Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 90
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 14, సెప్టెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కిమ్స్ దవాఖానాలో అరుదైన చికిత్స




2లో..

## స్టూడెంట్ల సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆందోళన

**గాంధీ మెడికల్ కాలేజీ వద్ద ఉద్రిక్తత**

**సస్పెన్షన్ పై పునరాలోచన లేదు: డీఎంఈ**



సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): గాంధీ మెడికల్ కాలేజీ లో జూనియర్ ఎంబీబీఎస్ విద్యార్థులను ర్యాగింగ్ చేసిన ఘటన లో 10 మంది సీనియర్ విద్యార్థులపై విధించిన ఒక ఏడాది సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొంత మంది మెడికల్ స్టూడెంట్స్ గాంధీ మెడికల్ కాలేజీ ఎదుట ఆందోళన నిర్వహించారు. ర్యాగింగ్ ఘటనపై విచారణ ఏకపక్షంగా చేశారని, ర్యాగింగ్ ఘటనపై మరోసారి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోలీసులు కాలేజీ వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తూ, కాలేజీ వద్ద బందోబస్తు నిర్వహించారు. ఈ నేపద్యంలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల తరపున ఐదుగురు విద్యార్థులు కాలేజీ ప్రిన్సిపాల్ ఛాంబర్ లోకి వెళ్ళి, డీఎంఈ డా.కే.రమేశ్ రెడ్డి, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. 10 మంది

# కాంగ్రెస్‌లో ఇంకా కొలిక్కిరాని పంచాయితీ

- భారీగా దరఖాస్తులు వెల్లువ
- కుదరని ఏకాభిప్రాయాలు
- తలలుపంటుకుంటున్న నేతలు



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-13): అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ కాంగ్రెస్ పార్టీలో గందరగోళ పరిస్థితులు పెరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సరైన అభ్యర్థులు దొరకని పరిస్థితుల్లో ఆ పార్టీ ఇటీవల చేపట్టిన దరఖాస్తుల ప్రక్రియ కొత్త పం చాయితీలకు తెరలేపింది. ఎమ్మెల్యే టికెట్ కావా లని దరఖాస్తు చేసుకున్న వారిలో గ్రామస్థాయి నాయకులు సైతం ఉండడం ఆ పార్టీ దుస్థితికి అద్దంపడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ములుగు, భూపాలపల్లి మినహా అన్ని చోట్లా పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. వారం దరిలోనూ టికెట్ తనకే వస్తుందన్న ధీమా ఉండగా వర్గ పోరు మరింత పెరిగింది. కొన్నిచోట్ల ఆధిపత్య పోరు తార స్థాయికి చేరగా పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. టికెట్ ఎవరికి వచ్చినా మిగతా వారు వ్యతిరేకంగాపనిచేసే పరిస్థితి కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో అదే అయోమయ పరిస్థితులు కొనసా గుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేం దుకు సరైన వారు దొరక్క ఆ పార్టీ ఆపసోపాలు పడు తున్నది. ఎన్నికల్లో గెలవడం మాట పక్కనబెడితే బీఆర్ఎస్‌కు కనీసం పోటీ ఇచ్చే వివరాలు 2లో..



## టెంట్లలో స్టంట్లు కాంగ్రెస్

- రాష్ట్రంలో బలం లేని బిజెపి
- ప్రజల సంతోషాన్ని కూడా ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి నాయకులు
- వీరి వల్ల బిఆర్ఎస్ ఎటువంటి నష్టం లేదు : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట,సెప్టెంబర్13 : ప్రజల సంతోషాన్ని కూడా చూసి ఓర్వలేని కాంగ్రెస్, బిజెపి నాయకులను ఎలా వర్ణించాలో అర్థకావటం లేదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. టెంట్లతో స్టంట్లు వేయడమే కాంగ్రెస్ పని. తెలంగాణ రాష్ట్రం పట్ల బీజేపీకి బరువు లేదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆ పార్టీలపై మండిపడ్డారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి మిగతా 6లో..

## చెడ్డి గ్యాంగ్, పార్ధు గ్యాంగ్‌ను మించిన ఘరానా దొంగలు

7లో..

- కర్నూల్, వరంగల్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో పట్టుబడ్డ ముఠా

## ప్రజలకు మేలు చేస్తే ఆనందం



- మంత్రి కల్వకుంట్ల తారకరామారావు
- సంగారెడ్డి జిల్లాలో మోనిన్ పరిశ్రమకు కేటీఆర్ భూమిపూజ

సంగారెడ్డి, సెప్టెంబర్13 : రాజకీయాలు చేయడం కంటే ప్రజలకు మేలు చేస్తే ఆనందం కలుగుతుందని, రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయని.. వాటిని ఎన్నికలప్పుడు చేసుకోవచ్చని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సంగారెడ్డి జిల్లాలో మోనిన్ పరిశ్రమకు కేటీఆర్ భూమిపూజ చేశారు. దేశంలోనే మొదటి యూనిట్‌ను సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేస్తున్న మోనిన్ సంస్థ.. రూ.300 కోట్లకుపైగా పెట్టుబడితో 40ఎకరాల విస్తీర్ణంలో పరిశ్రమ ఏర్పాటు మిగతా 7లో..

## దేశానికే ఆదర్శమైన అభివృద్ధిలో తెలంగాణ ఆదర్శం



**మహిళలకు జిల్లా రాజకీయాలలో ప్రాధాన్యం**

**జగిత్యాలలో మరిచిపోలేని అభివృద్ధి జరిగింది**

**రాహుల్ గాంధీ రాజకీయాలకు పనికి రాదు**

**మోడిని ఎదుర్కోలేని రాహుల్**

జగిత్యాల సెప్టెంబర్ 13 : తెలంగాణలో దేశంలో లేనంత అధివృద్ధి జరుగుతుందని, అది చూడలేని కాంగ్రెస్ వాళ్ళు, అధికారం మాకిస్తే ఇతర కాంగ్రెస్ రాహస్తరలలోని అభివృద్ధి ఇక్కడ చేస్తామని కాంగ్రెస్ నాయకులు జీవన రెడ్డి చెపుతుంటారని, తల్లికి తిండి పెట్టలేనవడు, పిన తల్లికి ఏమో చేసిందన్నట్లుగా కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. జగిత్యాల లో జరిగిన భారాస కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. కార్యకర్తల సమ్మేళనంలా కాకుండా, ఒక ఇంటిపండగలా చేసుకొనే స్ఫూర్తిని ఇచ్చిన కెసిఆర్ కు కృతజ్ఞతగా ఉండాలని ఆమె సూచించారు. తెలంగాణ దేశంలోనే అన్నిటా ప్రథమ స్థానంలో ఉన్నాం. రైతుల సంక్షేమం, మహిళల అభివృద్ధి, వెనుకబడిన, దళిత అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతిని కోరుకొంటున్న చిత్తశుద్ధి గల నాయకుని అడుగుజాడలలో నడిచి, జగిత్యాల లో గులాబీ జండా చరిత్ర సృష్టించింది. సృష్టించన చరిత్రను నిలుపుకోవాల్సిన బాధ్యత కూడా మనమీద ఉందని తెలిపారు. రాష్ట్రంలో అన్నీ నియోజక వర్గాలకన్నామిన్నగాజగిత్యాల నియోజక వర్గ అభి వృద్ధిని సాధించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, తనకు వివరాలు 2లో..

## భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..




7లో..

## ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరిట రూ.40 కోట్లకుపైగా మోసం

వివరాలు 7లో..

## ప్రజానాడి




## రాచారికాపు పాలన అంతం చేయాలి

**కాంగ్రెస్ నాయకులు జోషి**



ధర్మపురి సెప్టెంబర్ 13(ప్రజా మంటలు) : ఇటు రాష్ట్రంలో కెసీఆర్ ప్రభుత్వం, అటు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న రాచరికపు పాలనకు చరమగీతం పాడి ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా సోనియా గాంధీ "విజయభేరి సభ" ఉండబోతుందని, ఈ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ జోషి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. సభ

## డిక్లరేషన్‌లోని ప్రతిహామీ నెరవేరుస్తాం

**ఉచిత విద్యుత్‌కు నాందిపలికిందే కాంగ్రెస్**

**కౌలు రైతులకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ**



హైదరాబాద్,సెప్టెంబర్ 13: కౌలు రైతులకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. రాబోయే రోజుల్లో వరంగల్ రైతు డిక్లరేషన్( సాక్షిగాఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని రాసిన లేఖలో భరోసా ఇచ్చారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచనకు నాంది పలికిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. పావలా వడ్డీకే రుణాలు, పంట బీమా, రైతు బీమా, ఇందిర జలప్రభ, రాయితీ విత్తనం, పెట్టుబడి రాయితీ, పంటకు మద్ధతు ధర, ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ కేంద్రాల ఏర్పాటు వంటి సమగ్ర రైతు అనుకూల నిర్ణయాలతో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది తమ పార్టీనేనని స్పష్టం చేశారు. వ్యవసాయం చేసి కూడా ప్రతి ఏటా కౌలు కట్టేందుకు అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి కోసం మరింత అప్పు చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. పంట పండినా, పండకపోయినా కౌలు చెల్లించడం తప్పనిసరని.. దీంతో పాటు గిట్టుబాటు ధర దక్కక కుదేలవుతున్నారన్నారు. కౌలు చెల్లించి, అప్పోసప్పో చేసి సాగులోకి దిగినా భవిష్యత్‌పై మిగతా 7లో..

## ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు



నిర్మల్, సెప్టెంబర్ 13 : శాస్త్రినగర్ క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ మండలం కేంద్రం, రాంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజా ర్టీతో హ్యాట్రిక్ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేసి నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, భవిష్య త్‌లో మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## క్వారీ బ్లాస్టింగ్ చేస్తుండగా కార్మికుడి మృతి

మహబూబాబాద్,సెప్టెంబర్ 13 : మహబూబాబాద్ జిల్లా గూడురు మండలం తీగలలేని గ్రామసమీపంలోని మెడివెస్ట్ క్వారీలో బాంబు బ్లాస్టింగ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ ఓ యువకుడు దుర్మరణం చెందాడు. మరొకరు గాయపడ్డారు. మృతుడిని కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామవాసి అమీర్ పాషాగా గుర్తించారు. మృతుడు మిడ్‌వెస్ట్ క్వారీలో జాకీ లేబర్‌గా పనిచేస్తున్నాడు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసునమోదుచేసుకునిప్రమాదానికిగల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## బెదిరింపులపై ఎస్‌పికి ఫిర్యాదు



నల్గగొండ,సెప్టెంబర్13 : ఉమ్మడి నల్గగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య బాధితులంతా మరోసారి మూకుమ్మడిగా పోలీ సులను ఆశ్రయించారు. వట్టె జానయ్య అరాచకాలు, ఆక్రమణాలను బయట పెట్టిన నేపథ్యంలో ఆయన అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారని.. వారితో తమకు ప్రాణభయం ఉన్నదని సూర్యాపేట జిల్లా ఎస్పీ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. వట్టె జానయ్య అరాచకాలు, అక్రమాలను కొద్దిరోజులుగా బాధితులు ఒక్కొక్కరుగా బయటపెడుతున్నారు. బాధితులు ఒక్కొక్కరుగా సూర్యాపేట జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యపై 2009 నుంచి ఇప్పటివరకు పలు పోలీస్ స్టేషన్లలో 18 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వంద వరకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఉం డేందుకు ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులు పిటిషన్ దాఖ లు చేశారు. అయితే ఇందుకు నిరాకరించిన న్యాయస్థానం.. జానయ్య పిటిషన్లను కొట్టేసింది. దీంతో వట్టె జానయ్యపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవాలని ఆయన, ఆయన అనుచరులు బెదిరింపులకు దిగారు. దీంతో జానయ్య, ఆయన అనుచరులు నుంచి ప్రాణహాని ఉందని బాధితులంతా మూకుమ్మడిగా సూర్యాపేట ఎస్పీని ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ.. జానయ్య, ఆయన అనుచరులను తొందరలోనే పట్టుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఆర్‌టిసిలో నగదు రహిత చెల్లింపులు

హైదరాబాద్,సెప్టెంబర్ 13 : ఆర్టీసీలోని అన్ని రకాల బస్సుల్లో త్వరలో నగదు రహిత చెల్లిం పుతో ప్రయాణం చేసే వెసులుబాటు రానుంది. పల్లె వెలుగు, సిటీ ఆర్డి నరీ సహా ఆపై స్థాయి బస్సులన్ని ంటిలోనూ ఐ-టిమ్స్ పరికరాలను అందుబాటులోకి తేనున్నారు. దీంతో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు గూగుల్ పే, ఫోన్ పే వంటి వాటితో ప్రయాణికులు తమ టికెట్ ధరను చెల్లించి, బస్సుల్లో ప్రయాణించొచ్చు. ఈ మేరకు బండ్లగూడ బస్‌డిపోను ఆర్టీసీ అధికారులు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. డిపోలోని ఆర్డినరీ, మెట్రో సహా మొత్తం 145 బస్సుల్లో ఐ-టిమ్స్‌ను వాడేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బండ్లగూడ డిపోలో అమలు చేసిన అనంతరం కంటోన్మెంట్ డిపోలో అమలు చేయనున్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,300 బస్సుల్లో దశల వారీగా ప్రవేశపెట్టేలా కార్యాచరణ రూపొందించారు.

## రాచారికాప్పు పాలన అంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన జోషి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా,పార్లమెంట్లో బిల్లు పాస్ చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,రెండు సార్లు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారం ఇస్తే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను 5 లక్షల రూపాయల అప్పుల రాష్ట్రంగా మార్చడం జరిగిందనీ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ విజయభేరి సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనభట్ల దినేష్, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, పిసిసి వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి, ఎల్డిఎం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందెని మొగిలి,ధర్మారం మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మన్సుక్,ఆవుల వేణు,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు కుంట సుధాకర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫియోద్దిన్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,మరియు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దేశానికే ఆదర్శమైన అభివృద్ధిలో తెలంగాణ ఆదర్శం



(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన మెజారిటీ కన్నా ఎక్కువ మందికి పెన్షన్లు ఇప్పించారని, ఈ సారి అంత కంటే ఎక్కువగా మెజారిటీతో గెలిపించాలని కవిత కోరారు. జగిత్యాల ఆత్మీయ కార్యకర్తల సభను చూస్తే జిల్లా మహాసభ లా ఉంది. జగిత్యాల లో సంజయ్ అన్న గెలుపు తో చరిత్ర సృష్టించారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తే సంజయ్ అన్న భారీ మెజారిటి తో గెలుస్తాడని , సంజయ్ అన్నని గెలిపించండి అల్లీపూర్ గ్రామాన్ని మండలము గా చేసి మీ చేతిలో పెడ్తాడని కవిత అన్నారు.జగిత్యాల మున్సిపల్ కి 130 కోట్ల నిధులు ఇచ్చాము. జగిత్యాల మున్సిపల్ కి మీరు కనీసం 13 కోట్ల నిధులు తెచ్చారా? ఇవే చివరి ఎన్నికలు అంటూ 2014 లో నా వేయసాయిపోయింది, ఇదే చివరి అవకాశం అంటూ, జీవన్ రెడ్డి మాట తప్పారు. జీవన్ రెడ్డి మాటమీద నిలబడే మనిషి కాదు జీవన్ రెడ్డి పెన్షన్ విషయం లో మాట్లాడిన తీరు చూస్తే కన్న తల్లి కి అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు పెడతా అన్నట్లు ఉందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు.తెలంగాణ రాష్ట్రము లో జగిత్యాల అన్నింటి లో మొదటి స్థానం లో ఉంది. దేశం లో అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ. సంజయ్ అన్న ని గెలిపించండి అల్లీపూర్ గ్రామాన్ని మండలము గా చేసి మీ చేతిలో పెడ్తాడని కవిత హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు దేశమంతా తిప్పికొట్టారని, అన్నీ కార్యక్రమాలను మన హైదరాబాద్ నగరంలో పెట్టుకొంటున్నారని, మనం చేసినదాన్నే మరో రూపంలో తమ డిక్లరేషన్ పేర ప్రకటించడం వారిలోని ఆలవచ్చానా శూన్యతను తెలుపుతుందని కవిత విమార్షించారు. దేశమంతా తిరస్కరించిన పార్టీ కాంగ్రెస్ రాహుల్ గాంధీ విఫల నాయకుడు. ఆలోచన లేని రాజకీయ నాయకుడు. కాంగ్రెస్ పార్టీ భారతదేశం లో రిజెక్ట్ అయిన పార్టీ. ఆ కాంగ్రెస్ నాయకులు జీవన రెడ్డి తన నాలబై ఏళ్ల రాజకీయ జీవితంలో జగిత్యాల్లావ తన కుటుంబాన్నే తప్ప ఏ ఇతర నాయకుని ఎదుగుదలకు తోడ్పడలేని నాయకూడాని విమర్శించారు. జగిత్యాల మున్సిపల్ మహిళకు రిజర్వ్ చేస్తే, తన మరదలికి ఆ పదవి కట్టబెట్టాడే కాని ఇతరులను పట్టించుకోలేదు. కానీ ఎమ్మెల్యే సంజయ్ గెలిచిన వెంటనే మున్సిపాల్టీ చైర్పర్సన్ పదవిని పద్మశాలి మహిళకు ఇచ్చారు. అలాగే రాయికల్ లో కూడా బీసీ నాయకునికి, మార్కెట్ కమిటీలు మహిళలకు, దళితులకు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే సంజయ్ దే. అందుకే భారాస ను ఎదురకోలేక ఎవ్వవవ మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారాస జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ మంత్రి గోడిసెల రాజేశాం గౌడ్, జిల్లాపరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఇంకా కొలిక్కిరానిపంచాయితీ

(మొదటిపేజీ తరువాయి)



స్థాయి నేతలు లేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో ప్రజల్లో అధికార పార్టీపై సానుకూలత కొనసాగుతున్నది. ప్రజలకు పదేండ్లుగా దూరంగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల్లోనూ ఓటమి పాలవుతున్నది. పదవుల కోసం రాజకీయం చేస్తుండడంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు పరిగణలోకి తీసుకోవడం లేదు. ప్రజలకు దగ్గరగా లేకపోవడంతో ఆ పార్టీ తరపున పోటీ చేసే వారు సైతం ఆ పార్టీకి దొరకడం లేదు. జనంతో సంబంధం లేనివారు, ఎన్నికల కోసమే పార్టీలో చేరుతున్న వారే దిక్కవుతున్నారు. బీఆర్ఎస్‌పై పోటీ చేసే అభ్యర్థులు లేక నైరాశ్యం నెలకొన్నది. ఆధిపత్యం కోసం ఆరాటంతో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ కాంగ్రెస్ తీరు దయనీ యంగా ఉంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అసెంబ్లీ స్థానాల్లో ఒకటి రెండు చోట్ల తప్ప కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవలు, వర్గపోరు కొనసా గుతున్నది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరూ లేని దుస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఇటీవల దరఖాస్తు ప్రక్రియ చేపట్టింది. దీంతో గ్రామ స్థాయి నాయకులు సైతం ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసిన అందరూ ఒక్కటే కావడంతో కొన్ని సెగ్మెంట్ల విభిన్న పరిస్థితులు నెలకొన్నాయి. మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సెగ్మెంట్‌లోనూ మండల స్థాయి నాయకులు వారితో సమానంగా టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. ఈ సెగ్మెంట్లలో అందరూ ఒక్కటే అనే పరిస్థితి వచ్చింది. దరఖాస్తు చేసిన అందరిలోనూ టిక్కెట్ తమకే అనే ధీమా కనిపిస్తున్నది. ఈ పరిస్థితితో కాంగ్రెస్ శ్రేణుల్లో అయోమయం మరింత పెరుగుతున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ సెగ్మెంట్లలో ములుగు, భూపా లపల్లి మినహా అన్ని స్థానాల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేసు కున్నారు. ఈ ప్రక్రియతో ఎక్కువ నియోజకవర్గాల్లో వర్గపోరు పెరిగింది. జనగామ నియోజకవర్గంలో పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎర్రమళ్ల సుధాకర్, గిరి కొండ ల్‌రెడ్డి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పొన్నాల, కొమ్మూరి వర్గాలు ఇప్పటికే వర్గాలుగా విడిపోయాయి. మరో ఇద్దరు దరఖాస్తు చేసుకోవ డంతో వర్గాలు పెరిగాయి. స్టేషన్ ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య, చేపూరి వినోద్, డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ, గంగారపు అమృతరావు, డాక్టర్ రాజమౌళి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎవరికి టిక్కెట్ వచ్చినా మిగిలిన వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసే పరిస్థితి ఉన్నది. పాలకుర్తి నియోజకవర్గంలో అను మాండ్ల ఝాన్సీరెడ్డి, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, లక్ష్మీనారాయణనా యక్, బండి సుధాకర్‌గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. ముగ్గురూ నియోజకవర్గానికి కొత్తవారే. బీఆర్ఎస్ అభ్యర్థితో పోటీపడే నేత లేకపోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నది. డోర్నకల్ నియోజకవర్గంలో జాటోత్ రాంచంద్రునాయక్, మాలోత్ నెహ్రూనాయక్, నునావత్ భూపాల్‌నాయక్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నలుగురు తలో దిక్కు అన్నట్లుగా ఉండడంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అయోమ యంలో ఉన్నాయి. మహబూబా బాద్ సెగ్మెంట్‌లో బలరాంనా యక్, బెల్లయ్యనాయక్, భూక్యా మురళీ నాయక్, నునావత్ రాధ, నునావత్ రమేశ్, దస్రూనాయక్ దరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువ మంది ఆశావహులు ఉండడంతో ఎవరికి టిక్కెట్ వచ్చినా మిగిలిన వారు ప్రతికూలంగా చేసే అవకాశం ఉన్నది. నర్సంపేట నియోజకవర్గం నుంచి దొంతి మాధవరెడ్డి, కత్తి వెంకటస్వామి దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ రెండు వర్గాలు విడిపోయి ఉన్నది. వీరిలో ఎవరికి రాకున్నా ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటారని ప్రచారం జరుగు తున్నది. వరంగల్ తూర్పు సెగ్మెంట్‌లో మాజీ మంత్రి కొండా సురేఖ, డీసీసీ అధ్యక్షురాలు మధ్య వర్గపోరు కొనసాగుతున్నది. వీరిద్దరితో పాటు ఎంబాడి రవీందర్, అజ్మతుల్లా హుస్సేని టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకు న్నారు. దీంతో కాంగ్రెస్ నాలుగు గ్రూపులుగా మారింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి గందరగోళంగా ఉన్నది. డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, మరో నేత జంగా రాఘవరెడ్డి మధ్య ఇప్పటికే వర్గపోరు కొనసాగుతున్నది. వీరికి తోడు కట్ల శ్రీనివాస్, రేపల్లె శ్రీనివాస్, తకళ్లపల్లి సారిక, రేపల్లె రంగనాథ్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వర్ధన్నపేట నమిండ్ల శ్రీనివాస్, కేఆర్ నాగరాజు, బక జడ్సన్, సిరిసిల్ల రాజయ్య, సుంచు రవి, బండెల భద్రయ్య, పులి అనిల్, ఆనంద్‌కుమార్, నరుకుడు వెంకటయ్య, యాకస్వామి, పెరుమాండ్ల రామకృష్ణ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నవారిలో ఉన్నారు. వీరిలో నియోజకవర్గ స్థాయి నేతలు ఎవరూ లేకపోవడంతో సెగ్మెంట్‌లోని కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నది. పరకాల నియోజకవర్గంలో ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, కొండా మురళీధర్ రావు, అవేలి దామోదర్, కటూరి దేవేందర్‌రెడ్డి, బొమ్మతి విక్రమ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ ఇప్పటికే రెండు, మూడు వర్గాలు విడిపోయింది. టిక్కెట్ల దరఖాస్తు తర్వాత వర్గాలు మరిన్ని పెరిగాయి.

## సిఎం కెసిఆర్ కృషితోనే ఆలయాల అభివృద్ధి : తన్నీరు హరీశ్‌రావు

### వందల కోట్లతో కొండగట్టు, యాదాద్రి ఆలయాలకు కేటాయింపు

సిద్దిపేట,సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ పార్టీ అధినతే కేసీఆర్ నిఖార్సయిన హిందువు.. ఆయనకున్న దైవభక్తి మూలంగా రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని మంత్రి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.40 లక్షల నిధులతో ఆలయ పునరుద్ధరణ పనులకు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడు తూ.. కేసీఆర్ నిఖార్సయిన హిందువు కాబట్టే రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రూ.1200 కోట్లతో యాదాద్రి టెంపుల్‌ను అభివృద్ధి చేశారు. రూ. 600 కోట్లతో కొండగట్టు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో గత 9 సంవత్సరాల నుంచి గుంట కూడా ఎండకుండా పంటలు పండుతున్నాయని చెప్పారు. ఒకనాడు తిండి గింజలకు తిప్పలు పడ్డ మనం.. ఇవాళ రెండు పంటలు పండిస్తూ దేశానికే అన్నం పెట్టె అన్నపూర్ణగా ఎదిగాం. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టి నీళ్లు తెచ్చింది కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. అర్చకులకు జీతాలు, ఆలయాల అభివృద్ధి కొరకు చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే అని స్పష్టం చేశారు. 10 000 దేవాలయాల్లో దూపాదీప నైవేద్యం కొరకు రూ.6000 వేలను రూ.10, 000కు పెంచి ఇస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. పొట్లపల్లి గ్రామంలో 140 దేవాలయాలు ఉన్నాయని, అలాంటి గ్రామంలో రూ.40 లక్షలతో రామాలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శివాలయ గాలి గోపురం నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

కుమ్రంభీం ఆసిఫాబాద్,సెప్టెంబర్ 13 : ఓ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. సిర్పూర్(యూ) మండలానికి చెందిన కుద్మెట జల్‌పథ్ రావు(53) 1990లో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో చేరారు. కానిస్టేబుల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్ దాకా ఎదిగారు. అయితే మంగళవారం రాత్రి తనకు ఛాతీలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులు తెలిపాడు. దీంతో అతన్ని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు వల్లే కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ మృతిపట్ల ఎస్పీ కే సురేశ్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు సురేశ్, రాణా ప్రతాప్ సంతాపం ప్రకటించారు. రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. రావు తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించేవారని స్పష్టం చేశారు.

## కిమ్స్ దవాఖానాలో అరుదైన చికిత్స



హైదరాబాద్, సెప్టెంబర్ 13 : పుట్టుకతోనే విపరీతమైన గూనితోపాటు వెన్నెముకపై అసాధారణమైన పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న ఛత్తీస్‌గఢ్ బాలిక (9)కు సికింద్రాబాద్ కిమ్స్ దవాఖాన వైద్యులు అరుదైన శస్త్రచికిత్సతో ఉపశమనం కల్పించారు. వైద్య పరిభాషలో 'కోజెనిటల్ డోర్సల్ కైఫోసిస్'గా పిలిచే ఈ సమస్యను సుదీర్ఘ శస్త్రచికిత్సతో విజయవంతంగా పరిష్కరించారు. వెన్నెముకలోని ఎముకలు అసంపూర్తిగా ఏర్పడటంతో ఈ సమస్య తలెత్తినట్టు వైద్య పరీక్షల్లో తేలిందని, ఎంతో సంక్లిష్టమైన ఈ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆ బాలికకు పక్షవాతం వచ్చే ముప్పు ఉన్నదని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్డియాలజిస్టులు, పల్మనాలజిస్ట్‌ల అభిప్రాయాలను తీసుకుని దాదాపు 6 గంటలపాటు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ శస్త్రచికిత్సలో భాగంగా ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్‌తోపాటు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా రోగి త్వరగా కోలుకోగలిగేలే చేసినట్టు తెలిపారు.

## 19వ తేదీ వరకు విచారణను ఏపీ హైకోర్టు వాయిదా



అమరావతి, సెప్టెంబర్ 13 : స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ నెల 19వ తేదీ వరకు విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు సీఐడీకి సమయం ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. సీఐడీ వేసిన కస్టడీ పిటిషన్‌పై సోమవారం ( ఈ నెల 18వ తేదీ ) దాకా విచారణ చేపట్టవద్దని ఏసీబీ కోర్టును ఏపీ హైకోర్టు ఆదేశించింది. చంద్రబాబును ఐదు రోజుల కస్టడీకి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఐడీ కస్టడీకి చంద్రబాబును పంపవద్దని ఆయన తరఫు లాయర్లు హైకోర్టును విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించి న్యాయస్థానం సోమవారం కస్టడీకి ఇవ్వద్దని ఆదేశించింది. అలాగే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలోముందస్తుబెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను కూడా 19వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

## చంద్రబాబు అరెస్టు కరెక్టే : కెపాల్



అమరావతి, సెప్టెంబర్ 13 : ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పా ల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు కచ్చి తంగా అవినీతికి పాల్పడ్డా రని, ఆయన అరెస్ట్ సరై నదే అని అన్నారు. 'టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ సరైనదే. ఆయన వందకు వందశాతం అవినీతికి పాల్పడ్డాడు. సీబీఎన్‌ని మహాత్మాగాంధీ, అంబేద్కర్‌తో పోల్చడం దారుణం. బాబు అరెస్ట్ అయినా ప్రజలతోపాటు టీడీపీ కార్యకర్తల్లో ఎలాంటి స్పందనా లేదు. ఇక లోకేశ్ యువగళం పాదయాత్రలో అందరూ పెయిడ్ ఆర్టిస్టులే' అని కేఏపాల్ విమర్శించారు. మరోవైపు తనను జ్యుడీషియల్ కస్టడీ (జైలు)లో కాకుండా గృహ నిర్బంధం (హౌస్ రిమాండ్)లో ఉంచాలన్న ఆయన విజ్ఞప్తిని విజయ వాడ ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ ఉద్యమం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నైపుణ్యాభివృద్ధి పథకం కుంభకోణంలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. రాజమండ్రి జైలులో ఆయనకు ప్రత్యేక భద్రత కల్పించామన్న సీఐడీ వాదనతో కోర్టు ఏకీభవించింది. దీంతో ఆయన తన కస్టడీని జైలులోనే కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీమా కోరెగావ్ హింస కేసులో నిందితునిగా ఉన్న మానవ హక్కుల సంఘం కార్యకర్త గౌతమ్ నవలఖాకు సుప్రీంకోర్టు 'హౌజ్ అరెస్ట్'కు వీలు కల్పించిందని, చంద్రబాబుకు కూడా అటువంటి అవకాశంఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు.

## తెలంగాణలో ఎక్కడా లేని అభివృద్ధి : తలసాని శ్రీనివాస్‌యాదవ్



సిద్దిపేట,సెప్టెంబర్13 : దేశం అబ్బుర పడే విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొండ పోచమ్మ రిజర్వాయర్‌లో ఉచిత చేప, రొయ్య పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకునే గొప్ప మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యరంగం నిర్లక్ష్యం చేయబడింది. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసి నేడు ఒక్క అవకాశం ఇవ్వమనడం వారి దివాళాకోరు తనానికి నిదర్శనం అన్నారు. తెలంగాణలో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే కండ్లు ఉండి కూడా చూడలేకపోతున్న కబోదులు అని ప్రతిపక్షాలపై మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ వంటి పథకాలతో సాగులో అద్భుతమైన ప్రగతిని సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మత్స్య ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ మల్లయ్య పాల్గొన్నారు.

# భారత్‌ను చూసి నేర్చుకోవాలంటున్న పాకిస్తానీలు

ఇటీవల ముగిసిన జీ20 సదస్సుతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచింది. ముఖ్యంగా భారత్ ఈ సదస్సును నిర్వహించిన తీరు ప్రపంచ నేతలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సదస్సుతో మన దాయాది పాకిస్తాన్‌లో ఆత్మపరిశీలన మొదలైనట్టుంది. ఎప్పుడు కశ్మీర్ గురించి మాట్లాడే ఆ దేశ ప్రజలు ఇప్పుడు భారత్ సాధించిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటున్నారు. అయితే, జీ20 సదస్సుకు పాక్ మీడియా ప్రాధాన్యం ఇవ్వలేదు. జీ20కి సంబంధించిన వార్తలు పాకిస్తాన్‌లోని ప్రధాన పత్రికల మొదటి పేజీల్లో కనిపించలేదు. కానీ, భారత్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ మాత్రం హెడ్‌లైన్లలో నిలిచింది. కొన్ని పత్రికలు ఈ వార్తను చివరి పేజీలో ప్రచురించాయి. అయితే, సదస్సుకు సంబంధించిన విషయాలపై కాకుండా కశ్మీరీ సంస్థల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ కథనాలు రాశాయి. డైలీ డాన్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, ది నేషన్ వంటి మీడియా సంస్థలు ఈ సదస్సుకు సంబంధించిన ఇంటర్నేషనల్ న్యూస్ ఏజెన్సీల వార్తలను తమ వెబ్‌సైట్‌లలో ప్రచురించాయి.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సదస్సుకు రాకపోవడం, ప్రధాని మోడీ టేబుల్‌పై భారత్ అని ఉన్న నేమ్ ప్లేట్, సమ్మిట్ కోసం ఢిల్లీలోని మురికివాడలను ఖాళీ చేయించట్ వంటి వాటికే పాకిస్తాన్ మీడియా ప్రాధాన్యమిచ్చింది. అయితే ఇది ఈ సదస్సు విశేషాలు పాకిస్తాన్ ప్రధాన మీడియాలో అంతగా కనిపించకపోయినప్పటికీ ..అక్కడి సోషల్ మీడియాలో మాత్రం బాగా చర్చ జరిగింది. భారత్, పాకిస్తాన్‌ను పోలుస్తూ తమ దేశ పరిస్థితిపై నిరాశ, నిస్పృహలు వ్యక్తం చేశారు. అసలు ఇప్పటి వరకూ పాకిస్తాన్‌లో ఏం జరిగింది? అని సోషల్ మీడియాలో కొందరు పోస్టులు చేశారు. భారత్ ఒకదాని తర్వాత మరొక అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తూ పోతోంది. పాకిస్తాన్ ఎక్కడుంది? అని కొందరు ట్విటర్ యూజర్లు ప్రశ్నించారు.మరికొందరు రెండు దేశాల చారిత్రక నేపథ్యాలను ప్రస్తావించడంతో పాటు, తమ దేశ దుస్థితికి సైన్యమే కారణమని నిందించారు. పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ భారత్‌తో సత్సంబంధాల కోసం రెండుసార్లు ప్రయత్నించారు. వాణిజ్య సంబంధాలు మెరుగుపరచాలనుకున్నారు. పాకిస్తాన్‌ను ప్రాంతీయ, ప్రపంచ వాణిజ్యానికి రవాణా కేంద్రంగా మార్చాలనుకున్నారు. కానీ, రెండుసార్లూ సైన్యం ఆయన్ను అడ్డుకున్న విషయం ప్రపంచానికి తెలియంది కాదు. 1999లో కార్గిల్, 2014-15లో 'మోడీ కా యార్ గద్దార్' అని ఇమ్రాన్ ఖాన్ ప్రచారం చేశారు. కానీ, భారతీయులు మాత్రం వేగంగా ముందుకు వెళ్తున్నారంటూ కొంత మంది ట్వీట్ చేశారు. జీ20 నిర్వహణ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వేదికపై ఇండియాను గ్లోబల్ సౌత్‌కి ప్రతినిధిగా చూపించాలని అనుకున్నారని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్, ఇక్కడి ప్రజల ప్రయోజనాలను ప్రపంచ వేదిక ముందుంచే ప్రయత్నం చేసిందని పాకిస్తానీ ప్రజలు తమ మనసులో ఉన్నదానిని కుండబద్దలు కొట్టారు. అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు భారత్ వేగంగా అడుగులేస్తోందన్నారు. పాకిస్తానీలు తమ గురించి తాము ఆలోచించుకోవాలని, పాకిస్తాన్ అందులో ఎందుకు భాగం కాలేదో ఆలోచించాలని, పాకిస్తాన్ తన విధానాలను సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని భారత్ సాధిస్తున్న పురోగతి పాక్ నేతలకు నొక్కి చెబుతోందనే వారు ఇప్పుడు ఆ దేశంలో పెరుగుతున్నారు. ప్రసంగాలు, నినాదాలు, ప్రమాణస్వీకారాల వల్ల ఒరిగేదేం లేదనే విషయం పాక్ ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోంది. పాకిస్తాన్ ఇప్పుడు తన ముందున్న అవకాశాలపై దృష్టి పెట్టాలంటున్నారు. పాకిస్తాన్‌ప్రజలు ప్రస్తుతం సొంత సమస్యలతో సతమతమవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు దేశంలో టెర్రరిజం సమస్య కూడా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారత్‌ను నాశనం చేయండి అనే నినాదాలు వింటూ పాక్ ప్రజలు పెరిగారు. భారత్‌ని అవమానించేందుకు ప్రయత్నించారు. కానీ ఇప్పుడు పాక్ ఎక్కడుంది.. భారత్ ఎక్కడుంది అని పాకిస్తానీలు ఆత్మపరిశీలన చేసుకుంటున్నారు. పాకిస్తాన్ ఇప్పటికీ ముందుచూపుతో లేకపోవడం వల్లే ఈరోజు ఈ పరిస్థితుల్లో ఉందని వారికి అర్థమవుతోంది.

# గో వృషభ పూజా పర్వదినం... పోలాల అమావాస్య"



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

భిన్న సంస్కృతులు, భాషలు, ధర్మాలు, ప్రజల కేంద్రస్థానమై, అఖండ మరియు అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని ప్రాచీన కాలంనుండీ వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో అధిక సంఖ్యాకులు రైతుల కావడం, ఎడ్లు మరియు నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధాన్ని ఏర్పరచుకున్న రైతు వాటికి కృతజ్ఞతను ప్రకటించే వారసత్వ ఆచార క్రమంలో, ఏటా శ్రావణ మాస ముగింపు దినమైన అమావాస్యను 'పోలాల అమావాస్య'గా పండగ జరుపుకోవడం అనాదిగా వస్తున్న సత్సాంప్రదాయం. దీనిని గో, వృషభ ఉద్దిష్టమైన పర్వదినంగా భావిస్తారు. శ్రావణ కృష్ణ అమావాస్యను తెలుగు ప్రజలు "పోలామావాస్య లేక పోలాలామావాస్య"గా వ్యవహరిస్తారు. "పోల' అనగా కడుపునిండా మేతమేసి నీరు త్రాగి పనిపాట లేకుండిన ఎద్దు అని అర్థం. "అమా" అంటే అమావాస్య. పోలాలామావాస్య అంటే ఎద్దులను బాగా మేపే అమావాస్య అని అర్థం. పౌరాణిక గాథ ప్రకారం అంధకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మను గూర్చి తపస్సుచేసి, అనేక వరాలు పొంది, వరగర్వం చేత ఒకసారి పార్వతిని కామించడం జరిగింది. శివుడు భూలోకానికి వెళ్ళిన వేళ కనిపెట్టి, అంధకాసురుడు పార్వతి వద్దకు వెళ్ళి తన దుష్టచింతను తెలిపాడు. అదిగాంచి వాకిట కావలిగల నంది అంధకునితో యుద్ధానికి తలపడ్డాడు. ఇంతలో శివుడు వచ్చి వియయం తెలుసు కుని అంధకాసురిని సంహరించాడు. ఈసదర్భంలో నందికేశ్వరుడు చేసిన సాయానికి మెచ్చి శివుడు, నందిని ఏదైనా వరం కోరుకో మన్నాడు. శిలాదుడు పొలము కెక్కిరిస్తూండగా ఆది వృషభ రూపమున నేను, ఆయనకు దొరికిన రోజు శ్రావణ బహుళ అమావాస్య కనుక, ఆనాడు వృషభ పూజ చేస్తే ఫల ప్రదమయ్యేట్లు అనుగ్రహించ మమని వేడుకోగా శివుడు అనుగ్రహించాడని తెలుస్తున్నది. మాళవదేశంలో 'పోల' పండువగా, మహారాష్ట్రలో 'పిఠోరి అమావాస్యగా, ఆంధ్రదేశంలో 'పోలాంబ' వ్రతాచరణలు ఆచరణలో ఉన్నాయి.

అలాగే పోలాల అమావాస్యతో ముడివడియున్న "పోలాంబ లేక పోలకమ్మ, పోలేరమ్మ" పేరుతో దేవీ పూజలు ఆచరించే నేపథ్యంలో, పెళ్లయి చాలా కాలమయినా సంతానం కలుగని స్త్రీలు, సంతానవతులైన స్త్రీలు ఈ వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయమై ఉంది. పిల్లలకు అకాల మృత్యు భయముండ కుండా పూజలు నిర్వహిస్తారు. సంతానం ఆయురారోగ్యాలతో ఉండటానికి కారణమైన గ్రామ దేవతల కరుణా కటాక్షాలు ఉండాలని, అందుకే మన పెద్దలు గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి పండుగల రూపాలలో ఎన్నో అవకాశాలు కల్పించారు. మరి అటువంటి గ్రామ దేవతలలో పోలేరమ్మ ఒక ముఖ్యమైన దేవత. పొలాల అమావాస్య భక్తి శ్రద్ధలతో జరుపుకుని, అమ్మవారుగా కొలవబడే గౌరీదేవిని పూజించి, పిల్లలకు పసుపు కొమ్ము కట్టిన తోరములను కట్టే కార్యక్రమాలు ఆచరిస్తారు. పోలాల అమావాస్య వేడుకల నిర్వహణ సనాతన ఆచారంగా వస్తున్నది.



పూజచేసే చోట ఆవుపేడతో అలికి, వరిపిండితో అందమైన ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, పసుపుకొమ్ము కట్టిన నాలుగు తోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుని పూజించి, తర్వాత ఆ కంద మొక్కలోకి మంగళగౌరీ దేవిని, సంతానలక్ష్మీ దేవినిగాని ఆవాహనచేసి షోడశోపచారాలతో అర్చించి, తొమ్మిది పూర్ణం, బూరెలు, గారెలు, తొమ్మిది రకాల కూరగాయలతో చేసిన పులుసు ఆమెకు నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత బహు సంతానవతి అయిన పెద్ద ముత్తయిదువును పూజించి, కొత్తచీర, రవికల గుడ్డ పెట్టి, నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని అమ్మవారికి వాయనంగా సమర్పించి దీవెనలు అందుకుంటారు. ఇలా చేస్తే పిల్లలు మృత్యువాత పడకుండా కలరా, మలేరియా , మశూచి మొదలైన వ్యాధులు రాకుండా పోచక్క తల్లి పిల్లలను కాపాడుతుందని విశ్వాసం.పొలాల అమావాస్య నాడు వ్యవసాయం కలవారు ఎద్దులకు పూజ చేస్తారు. వ్యవసాయం లేనివారు ఎద్దు బొమ్మలు మట్టితో చేసి వాటికి పూజ చేస్తారు.


ఏరువాక (జ్యేష్ట) పౌర్ణమి నుండి వ్యవసాయ పనులతో తీరిక ఉండని ఎద్దులకు ఆటవిడుపుగా, రైతులు ఎద్దుల నాలుకలకు ఉప్పురాచి, నాగలి కట్టక, వ్యవసాయ పనులకు తాత్కాలికంగా విశ్రాంతి నొసంగి, ఎడ్లను రంగు రంగులతో అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, అలంకరించి ,"వృషభోత్సవాన్ని" ఆనందోత్సాహాల మధ్య జరుపు కుంటారు. గ్రామదేవతను ఆరాధిస్తూ ... వ్యవసాయానికి సహకరించే పశువులను పూజించే పర్వదినం కనుక ఇది ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తుంది. పోలాల అమావాస్య సందర్భంగా గృహిణులు మట్టితో ఎడ్లను, పశువుల కాపరి మృణ్మయ మూర్తులను తయారు చేసి, పూజలు నిర్వహిస్తారు. సర్వ బాధల, సకల రోగాల నివారణార్థం మరియు సర్వజనులు సుఖ శాంతులలో వర్ధిల్లాలని గ్రామ దేవతయైన పోచమ్మను ప్రార్థించి, ఆరాధించి, సువాసినులను తమ ఇళ్ళకు విందులకు ఆహ్వానించి, పోచమ్మతల్లి ప్రతిరూపా లాగా భావించి, కైమోడ్పులు, భోజన తాంబూల దక్షిణ, కట్నకానుకలతో సంతృప్తి పరచే ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈసందర్భంగా ముత్తయిదువలు పోటీలుపడి వంటకాలు తయారు చేయడం సనాతన ఆచారంలో భాగం.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు.. -ఎడిటర్

# తియ్యటి మామిడి పండ్లు



మామిళ్లగూడెం అనే ఊరిలో రామకృష్ణయ్య అని రైతు ఉండేవాడు. అతడు చక్కగా వ్యవసాయం చేస్తూ మంచి పంటలు పండించేవాడు. అతనికి ఉన్న ఎర్ర సెక్కని నేలలో అంటూ మామిడి చెట్లు నాటించాడు. నాటిన కొద్ది కాలానికి మధురమైన మామిడి పండ్లు కాసినవి. దీనితో అతడు ఎంతో అల్లారి ముద్దుగా తోటను చూసుకునేవాడు. చుట్టుపక్కల వాళ్లు వచ్చి ఆ పండ్లను కొనడంతో బాగా గిరాకీ పెరిగింది. ఆ పండ్ల తోటకు కాపలగా ఇద్దయ్య అనే వ్యక్తిని నియమించాడు.

వేసవి కాలం కావడంతో రామకృష్ణయ్య ఇంటికి బంధువులు వస్తారని కబురు చేరింది. అందుకుగాను తోటమాలిని పిలిచి "రేపు రుచికరమైన మామిడి పండ్ల ను తెంపుకొని ఇంటికి రా" అని చెప్పాడు. తోట మాలి ఇద్దయ్య సరే అని అన్నాడు. యజమాని ఆదేశానుసారము మామిడి తోట కి వెళ్లి గంపనిండా మామిడి పండ్లు కోసుకుని తెచ్చాడు.

ఇంటికి వచ్చిన బంధువులు భోజనాలు తిన్న తర్వాత వారికి మామిడి పండ్లు పెట్టారు. కానీ అవి పుల్లగా ఉన్నందున సరిగ్గా వాటిని తినలేక పోయారు. ఆ విషయాన్ని గమనించిన రామకృష్ణయ్యకు బాగా కోపం వచ్చింది. తియ్యటి పండ్లు తెమ్మంటే పుల్లటి పండ్లు తెస్తావా అని తోటమాలిపై రుస రుస లాడాడు.

ఏ చెట్టు ఎటువంటి పండ్లు కాస్తాయో నీకు తెలియదా. చూసి మంచి పండ్లను తీసుకురమ్మని చెప్పాను కదా! నీవు చేసిన నిర్వాకానికి మర్యాద పోయింది. మళ్ళీ ఎప్పుడూ ఇలా చేయొద్దని రామకృష్ణయ్య తన ముఖాన్ని ఎర్రగా చేసుకుంటూ కోపగించాడు.

వెంటనే తోటమాలి ఇద్దయ్య " అయ్యా ! నేను చెట్లను కాపాడే తోటమాలిని మాత్రమే. నా ప్రాణానికి ప్రాణంగా చెట్లను రక్షించడమే నా విధి. నేను ఇంతవరకు మీ తోటలోని ఏ చెట్టు పండును కూడా తినలేదు. నాకు రుచిఎలా తెలుస్తుంది? అలా తినడం దొంగతనంతో సమానం అని నా నమ్మకం. అందుకే తీయటి పండ్లు ఏవో పుల్లటి పండ్లు ఏవో తెలియక తెంపుకొని వచ్చాను. నన్ను క్షమించు నాయనా! అంటూ వేడుకున్నాడు.

అతని నిజాయితీ మాటలకు బంధువులతో పాటు యజమాని కూడా మెచ్చుకున్నాడు. తోటమాలి నెలసరి జీతాన్ని యజమాని రామకృష్ణయ్య పెంచడమే కాకుండా జీవితాంతం తన తోటకు తోటమాలిగా భాధ్యత అప్పగించాడు . దీనితో ఇద్దయ్య సంతోషపడ్డాడు.

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**


# జనాలను నమ్ముకున్న నాయకుడు కెసిఆర్

## మోడీకి, సిఎం కెసిఆర్ దాంట్లో పోటీ లేదు : హరీశ్‌రావు




సిద్దిపేట,సెప్టెంబర్13 : తెలంగాణలో జనాలను నమ్ముకున్న నాయకుడే నిలబడ తాడు.. జమిలిని నమ్ముకున్న నాయకుడు కాదు అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. నల్లాలు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా..? నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ కావాలా? అనే విషయాన్ని ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణ సమాజం మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకుందని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజక వర్గంలో ఎన్నికల సన్నాహక కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎట్లా ఉండాలంటే సతీష్ బాబు లాగా ఉండాలే. నిజాయితీగల శాసనసభ్యుడు అని ప్రశంసించారు. ఆ రోజుల్లో గులాబీ జెండాకు ఉత్తర తెలంగాణలో అడ్డా అంటే మాకు కెప్టెన్ లక్ష్మీకాంతరావు. కొన్ని వందలసార్లు ఉద్యమంలో అన్నం పెట్టి ఆతిథ్యం ఇచ్చినటువంటి గొప్ప ఇల్లు మా సతీష్ అన్నది. తెలంగాణ కోసం గట్టిగా నిలబడేటువంటి మంచి మనసున్న కుటుంబం మా కెప్టెన్ కుటుంబం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎవరినడిగినా మూడోసారి ఎవరు ముఖ్యమంత్రి అంటే కేసీఆర్ అనే సమాధానం వస్తుందని, హుస్నాబాద్‌లో కూడా మూడోసారి సతీష్ కుమార్‌ను గెలిపించుకుందాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. గౌరెల్లి ప్రాజెక్టు పూర్తవుతుందంటే ఇది కేవలం కేసీఆర్ వలన సాధ్యమైందన్నారు. మిడ్ మానేర్ ద్వారా గోదావరి నీళ్లను హుస్నాబాద్ నియోజకవర్గానికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. గండి మహాసముద్రం ఏడాది లోపల నిర్మించి నిలిచామన్నారు. గౌరెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారు. అయినా సరే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి అంటే అది కేసీఆర్ వల్లనే సాధ్యమైందని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీది దొంగ డిక్లరేషన్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో 2000 పెన్షన్ ఇచ్చారా..? కల్యాణ లక్ష్మి ఇచ్చారా..? మిషన్ భగీరథ మంచినీళ్లు ఇచ్చారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓట్లు అడుగుతదని నిలదీశారు. చీప్ ట్రిక్కులకు మాయమాటలకు ప్రజలు మోసపోవద్దు. తెలంగాణ సమాజం మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేయాలని సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకుంది. గులాబీ సైనికులుగా మనం ప్రతి ఇంటికి వెళ్లి వాస్తవాలను ప్రజలకు వివరించాలని హరీశ్‌రావు సూచించారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బిచాణ ఎత్తేసింది.. ఓటమి భయంతోనే బీజేపీ జమిలి ఎలక్షన్లు అంటు ఒదని మంత్రి ధ్వజమెత్తారు. తెలంగాణలో జనాలని నమ్ముకున్న నాయకుడే నిలబడతాడు.. జమిలిని నమ్ముకున్న నాయకుడు కాదని చెప్పారు. ఇండియా ? పాకిస్తాన్ మధ్య కొట్లాట, హిందూ ముస్లింల కొట్లాట పెట్టి బీజేపీ గెలవాలనుకుంటుందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను నూకలు బుక్కమన్న బీజేపీకి నూకలు లేకుండా చేశారు ప్రజలు. కాంగ్రెస్, బీజేపీ తిట్లలో పోటీపడితే మనమేమో కిట్లతో పోటీ పడుతున్నాము. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలు అమలు చేస్తున్నాం. తిట్లు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి.. కిట్లు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు లక్ష్మీకాంతరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు వోడితెల సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన వేముల ప్రశాంత్



నిజామాబాద్,సెప్టెంబర్13 : కలుషిత ఆహారంతో విద్యార్థినులు అస్వస్థతకు గురైన నిజామాబాద్ జిల్లా భీమ్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మంత్రి వేముల ప్రశాంత్ బుధవారం తనిఖీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థినులకు మెనూప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. తాను మళ్లీ ఆకస్మిక తనిఖీలకు వస్తానన్నారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించకపోతే ఎంతటివారినైన ఉపేక్షించే ప్రసక్తే లేదని మంత్రి వేముల స్పష్టం చేశారు. మంత్రి ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, టాయిలెట్స్, స్టోరూమ్ పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థినులతో ఆప్యా యంగా ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలేమైనా ఉంటే తాను పరిష్కరిస్తానని, బాగా చదువుకోవాలని విద్యార్థినులకు భరోసా కల్పించారు. వంటగది, స్టోరూం, బాత్ పరిశుభ్రంగా ఉండడానికి చేయాల్సిన చిన్న చిన్న పనులను వెంటనే ప్రారంభిం చాలని అధికారులను మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. అక్కడి నుంచే జిల్లా కలెక్టర్ రాజీవ్ హనుమంతుతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి వేముల పలు సూచనలు చేశారు.

# రైతన్న ఓ రైతన్నా



రైతన్న ఓ రైతన్నా
నువ్వు కష్టపడితేనే మాకు బువ్వన్న
చుక్క పొద్దుకు లేసి
పొద్దుందాక చెమటోడ్చి
ఆరుగాలం శ్రమిస్తేనే
మాకు పట్టెడు బువ్వన్న
రైతన్న ఓ రైతన్నా
నువ్వు పొద్దున నుంచి పొద్దుకేదాకా
నడుము నొచ్చినా
కాళ్లు గుంజినా
కష్టిస్తేనే మాకు బ్రతుకన్నా .
ఋఋ-
గోమాసి సన్నీ
7వ తరగతి
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులపాఠశాల
**కోటపల్లి, మంచిర్యాల జిల్లా,**
**8897449519**

## టెంట్లలో స్టంట్లు కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

పనులను ప్రారంభించిన అనంతరం మంత్రి మీడియా సమావేశంలో మట్లాడారు. ఇవాళ రూ.19 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ కోసం కేంద్రంలో కొట్లాడం కాంగ్రెస్ చేతకాదు. 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని,కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం బాధ్యత లేదని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఏమన్నా అభివృద్ధి జరిగిందా..? అంటూ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ సమాజం మూడోసారి కేసీఆర్ను ముఖ్యమంత్రి చేద్దామని ప్రజలే సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకున్నారని చెప్పారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి చూసి నేర్చుకుని మీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీకి మంత్రి సూచించారు. ఒకప్పుడు హుస్నాబాద్‌లో అన్ని గుంతల రోడ్లు ఉండేవి ఇప్పుడు అన్ని సీసీ రోడ్లుగా మారయన్నారు.దాదాపుగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రూ.7752 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం. 2500 కోట్ల రూపాయలతో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేశాం. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతానికి రెండు పంటలకు ఢోకా ఉండదన్నారు. నిందలు వేయడంతో పాటు మతతత్వ రెచ్చగొడుతున్న పార్టీ బీజేపీ. వచ్చే ఎన్నికల్లో అబద్ధాల కాంగ్రెస్‌కు అభివృద్ధి సాధించిన బీఆర్ఎస్ పార్టీ విజయాలకు పోటీ ఉంటుందని పేర్కొన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్కటైనా అమలు చేసిందా..? చర్చకు నేను సిద్ధమని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసిన కేసీఆర్ మూడోసారి సీఎంగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ మూడోసారి గెలువడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజలకు మేలు చేస్తే ఆనందం

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు సింగిల్ విండో తీసుకువచ్చిందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టె పరిశ్రమలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. స్థానిక యువతకు ఉద్యోగం కల్పించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. పరిశ్రమ ఏర్పాటుతో ప్రత్యక్షంగా.. పరోక్షంగా 400 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు మీ ప్రాంతాల్లో పరిశ్రమ వస్తే సహకరించాలని కోరారు. కొంతమంది రాజకీయాలు చేస్తారని, నిజానిజాలు తెలుసుకోవాలని, ఎవరు పరిశ్రమ పెట్టినా కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ మారిందన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పరిశ్రమలు వచ్చినప్పుడు అందరూ సహకరించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలన్నారు.భారతదేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని.. తెలంగాణలో ఐదురకాల విప్లవాలు ఆవిష్కృతమవుతాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## సిఎం కెసిఆర్ స్పీడ్‌ను తట్టుకునే దమ్ము ప్రతిపక్షాలకు లేదు

(మొదటిపేజీ తరువాయి)

కవిత పాల్గొని ప్రసంగించారు. రేపట్నుంచి హైదరాబాద్ వేదికగా సీడబ్ల్యూసీ సమావేశాలు జరుగుతున్నాయని, ఇక గాంధీ పరివారం అంతా ఇక్కడికి వస్తోంది అని కవిత పేర్కొన్నారు. మొన్న ఖర్గే వచ్చి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఇచ్చారు. మేం వచ్చి పోడు పట్టాలు ఇస్తామంటున్నారు. అసలు వీళ్లు అప్‌డేట్ కారా..? మొన్ననే మనం పోడు పట్టాలు ఇచ్చేశాం. రాహుల్ గాంధీ అప్‌డేట్ లేని ఔట్‌డేటెడ్ నాయకుడు అయిపోయారు. కెసీఆర్ అంటే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు అని ఎప్పుడు చెబుతుంటాను.. కానీ కేసీఆర్ అంటే కైండ్ హార్టెడ్, కమిటెడ్ రెస్పాన్సిబుల్ లీడర్ అని కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మమూలు మనిషి కాదు. ఇలాంటి నాయకులు చాలా తక్కువ మంది ఉంటారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయింది. దేశంలో కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్నారు. అలాంటి పార్టీని జగిత్యాలలోనూ ఓడించాలి. తెలంగాణలో ఊహకందని అభివృద్ధి జరుగుతుంది. దీంతో ప్రతిపక్షాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. కాంగ్రెస్ నేతల మాటలు విని మోసపోవద్దు అన్నారు. మన తెలంగాణకు అలాంటి నాయకుడు దొరికారు. తెలంగాణ ఉద్యమం కొనసాగించిన పార్టీనే అధికారంలోకి వచ్చింది అని కవిత తెలిపారు. ఆయనకు ఆలోచన లేదు. కేసీఆర్ స్పీడ్‌ను అందుకోలేరు అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ మోదీని ఆపలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి జాతీయ ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనే అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారని కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలకు గులాబీ పార్టీ శ్రీరామరక్ష. కేసీఆర్ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ ఉంది. కాబట్టి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలి. తెలంగాణ అంటే ఒకనాడు విషాదగాథ? ఇప్పుడు తెలంగాణ అంటే విజయగాథ అని కవిత పేర్కొన్నారు.

## డిక్లరేషన్‌లోని ప్రతిహామీ నెరవేరుస్తాం

(మొదటిపేజీ తరువాయి)



బెంగ.. గుండెల మీద కుంపటిలాగా సెగపుట్టిస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ప్రణాళిక లోపం, విధానరాహిత్యం వల్ల తెలంగాణలో వ్యవసాయ రంగం పరిస్థితి దయనీయంగా తయారైందని ఆరోపించారు. సాగుకు పూర్వవైభవం తేవడానికి నడుం కట్టాల్సిన అవసరం ఉన్నదని.. పరిస్థితులు విశ్లేషించి సాగు చేసే ప్రతి ఒక్కరికి భరోసా కల్పించేందుకు కాంగ్రెస్ రైతు డిక్లరేషన్‌కు రూపకల్పన చేసిందన్నారు. గతేడాది మేలో రాహుల్‌గాంధీ సమక్షంలో వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం తెచ్చి భూమి కలిగిన రైతులు, కౌలు రైతులకు ప్రతి ఎకరాకు ఏటా రూ.15 వేలు పెట్టుబడి సాయం చేస్తామని హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేసే విధంగా హామీ ఇచ్చారని, మెరుగైన పంటల బీమా పథకం తెచ్చి.. ప్రకృతి విపత్తుల వల్లనో లేదా మరో కారణంగా పంట నష్టం జరిగితే శరవేగంగా నష్టం అంచనా వేయించి పరిహారం అందేలా చూస్తామని లేఖలో ప్రస్తావించారు. రైతుల పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమేవరంగల్ డిక్లరేషన్ నని.. కర్షకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని ఆరోపించారు. రాబోయే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. రైతుల తలరాతను మారుస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో రైతు రాజ్యస్థాపనే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతి మాట అమలు చేసి తీరుతాం.. రైతులెవ్వరూ ఆధైర్యపడొద్దని స్పష్టం చేశారు.

# గ్రామపంచాయతీలు అభివృద్ధిలో జాతీయస్థాయి అవార్డులు పొందాలి

### మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తూ జాతీయ స్థాయికి ఎదిగి అవార్డులు సాధించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ %--% 2023 జిల్లా స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రోజున జిల్లా కార్యాలయాల సమీకృత సముదాయాల సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయి 15 గ్రామ పంచాయతీలకు అవార్డులు రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా గ్రామాల స్థితిగతులు మారుతున్నాయని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతీ నెల గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తద్వారా దేశానికే ఆదర్శవంతమైన గ్రామాలుగా కీర్తి సంపాదిస్తున్నాయని అన్నారు. ముమ్ముందు కూడా ఇదే కృషితో ప్రగతి సాధించి ఉత్తమ స్థానాలుగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతి రాజ్ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామ అభ్యుదయానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నేడు మనం అనుభవిస్తున్నామని అన్నారు. భావి తరాల వారికీ మంచి వాతావరణం అందించడం కోసం గ్రామాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. వంద శాతం ఇంటిపన్ను వసూళ్ళ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ఇటీవల కేంద్ర పరిశీలకుల బృందం జిల్లాలో పర్యటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఇదే స్పూర్తితో సర్పంచులు, గ్రామీణాభివృద్ధి అధికారులు పని చేసి జాతీయ స్థాయి అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. వచ్చే వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకులను నెలకొల్పి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. శాసన మండలి సభ్యులు ఎల్. రమణ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పోటీతత్వంతో పనిచేసి సాధించాలని అన్నారు. సమస్యలను సునాయాసంగా పరిష్కరించేందుకు తోడ్పాటు అందిస్తామని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించినందుకే అవార్డులు రావడం నిదర్శనమని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ శాసన సభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నాయని అన్నారు. సర్పంచులు,



పంచాయతి కార్యదర్శులు పోటీతత్వంతో పని చేసి భవిష్యత్తులో జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... దేశంలోనే మన జిల్లా రెండవ స్థానంలో అభివృద్ధి కార్యక్రమాలలో నిలవడం శుభపరిణామమని అన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారం, అధికారుల పర్యవేక్షణ, ప్రజల భాగస్వామ్యం ద్వారానే ప్రగతి సాధించామని అన్నారు. అంతకుముందు పలువురు అవార్డు పొందిన సర్పంచులు, వారి గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్, డిసి ఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్రావ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, గ్రామీణాభివృద్ధి అధికారులు, సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు, ఎం.పి.టి.సి.లు, సర్పంచులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన

### పాల్గొన్న పుట్ట మధుకర్



మహాదేవపూర్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి అనుబంధ ఆలయం శుభానంద దేవి అమ్మవారి ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, ధర్మకర్తలు, ప్రజా ప్రతినిధులు, భక్తులు ఉన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ – 2023 జగిత్యాల జిల్లా గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మెట్‌పల్లి మండలానికి చెందిన రెండు గ్రామాలకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామ పంచాయతీలకు అవార్డులు వచ్చాయి. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్న వెల్లుల్ల సర్పంచ్ గూడూరు రజనీ తిరుపతి, చింతల్ పేట సర్పంచ్ మేకల అర్చన సుదర్శన్

## ధర్మపురి అభివృద్ధి ప్రదాత కొప్పుల ఈశ్వర్

### మద్దతుగా ఏక గ్రీవ తీర్మానం చేసిన నేతకానీ సంఘము




గొల్లపల్లి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం చందోలిలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్ నేతకాని ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ నేతకానీ సంక్షేమ సంఘము ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవీందర్, ఎంపీటీసీ చింతం అశోక్ ఉపసర్పంచ్ కట్కూరి రమేష్, నేతకానీ సంగం గోలపల్లి మండల అధ్యక్షులు బిడ్డల లక్ష్మి రాజాం బీఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్, గొల్లపల్లి మండల ఉపాధ్యక్షులు దూట మల్లేష్, విద్య కమిటీ చైర్మన్ బుసరపు సిధార్థ, ధర్మపురి మండల ఇంచార్జి ముదిమాదిగు శ్రీనివాస్, ధర్మారం మండల అధ్యక్షులు రాగుల మల్లేషం, ప్రధానకార్యదర్శి గోగు దేవేందర్, గంజాయిల గంగాధర్, టేకుమట్ల ఆనంద్, జాడి రాజశేఖర్, దుర్గం రాజేందర్, నూతనంగా ఎన్నిక అయినా నేతకానీ సంగం చెందోలి, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి అశోక్, ప్రధానకార్యదర్శి బండారి అజిత్, ఉపాధ్యక్షులు దూట నరేష్, కోశాధికారి దుట రమేష్, సభ్యులకి జిల్లా మరియు మండల అధ్యక్షులు సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ అశోక్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓం నమో వీరభద్రాయ నమః

### శ్రావణమాసం సందర్భంగా స్వామి వారి గ్రామ పర్యటన



భీమదేవరపల్లి సెప్టెంబర్ 13 (ప్రజా మంటలు): ఉత్తర తెలంగాణలో అత్యంత ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి ఊరేగింపు, సేవా కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఓం నమో వీరభద్రాయ నమః అంటూ వీరభద్రుని దర్శించు కున్నారు. స్వామి వారి గ్రామ పర్యటన సంద ర్భంగా వీరభద్ర స్వామిని ప్రత్యేక అలం కరణ, అభిషేకాలతో ఊరేగిం చారు. ఆలయ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ఈవో కిషన్ రావు, వేద పండితులు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారం అందుకున్న సర్పంచ్ శ్రీపతి బాపు



మహాదేవపూర్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ మిషన్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మహాదేవపూర్ గ్రామానికి జిల్లా స్థాయి ఉత్తమ గ్రామపంచా యతీ అవార్డు లభించింది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా 2022-2023 సంవత్సరానికి గాను స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారం అందుకున్న సర్పంచ్ ఐదు వేల జనాభా పైగా గల గ్రామాల విభాగంలో జిల్లా స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు దక్కించుకోవడం గర్వంగా ఉందని సర్పంచ్ శ్రీపతి బాపు అన్నారు. గ్రామ కార్యదర్శి సమ్మయ్య కు కూడా అవార్డు దక్కింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, ఎంపీఓ ప్రసాద్, ఎంపీడీఓ ఏపీఓ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ మహాదీక్ష



సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): ఈనెల 18 నుండి 22 వరకు కొనసాగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అడ్డగుట్టలో చేస్తున్న మహాదీక్ష బుధవారం నాటికి 3 వరోజుకు చేరుకుంది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఎస్.పీ. తో పాటు ఎమ్మార్పీఎస్. ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్టలో మాదిగ మహిళా సమైక్య సికింద్రాబాద్ ఇన్చార్జ్ సూరారం సుజాత మాదిగ అధ్వర్యంలో మహా దీక్ష చేస్తున్నారు. దీక్షకు అధ్యక్షత వహించిన అడ్డగుట్ట డివిజన్ ఇంచార్జ్ బాలుగుల మహేష్, ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.ఎస్.పీ జాతీయ నాయకులు మంతిని సామ్యూల్ మాట్లాడుతూ.... ఈనెల 17న కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై తీర్మానం చేయాలని కేవలం చేవెళ్ల డిక్లరేషన్ తో చేతులు దులుపుకోవద్దని గుర్తు చేశారు. అలాగే బీ.ఆర్.ఎస్. ఎంపీలు 18 నుండి 22వరకు జరుగు పార్లమెంట్ అత్యవసర సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై గళమెత్తే విధంగా సీఎం కేసీఆర్ చొరవ తీసుకోవాలని కోరారు. మహాదీక్షను ఎం.ఎస్.పీ సికింద్రాబాద్ కో ఆర్డినేటర్ దప్పు మల్లికార్జున్ వచ్చి దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం అందించి, దీక్షను విరమింపచేశారు. దీక్ష కార్యక్రమంలో నాయకులు చెండేడి వేణుగోపాల్, ఇంజపూరి, రజిని, ఉమా, పందిరి రేణుక, జాలన ఓదమ్మ, నటరాజు, సుచిత, మరెమ్మ, అశ్విని, రాధిక, వైద్యవి, మంజు, కమలమ్మ పాల్గొన్నారు.

## యన్.ఆర్. ఐ. పాలసీ మీద నివేదిక సమర్పించిన యన్.ఆర్.ఐ. కన్వీనర్ డా. షేక్ చాంద్ పాష

హైదారాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): యన్.ఆర్.ఐ. పాలసీ మీద నివేదిక సమర్పిస్తూ యన్ ఆర్ ఐ కన్వీనర్ గా డా.షేక్ చాంద్ పాష గారు, ఎన్నారై పాలసీ డిక్లరేషన్ కొరకు హైదారాబాద్ గాంధీభవన్లో మెయిన్ పేస్ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఎన్నారై పాలసీ డిక్లరేషన్ కొరకు నివేదికలు సమర్పించడం జరిగింది. ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి గారు మరియు స్టేట్ చైర్మన్ యన్ ఆర్ ఐ సెల్ టీ పి సి సి,డా. బి. యమ్. వినోద్ కుమార్ గారు సూచన మేరకు ఎన్నారై పాలసీ అమలు కొరకు వారు చేస్తున్న కృషిని ఎన్నారై బాధితుల పక్షాన ఈరోజు పూర్తిస్థాయిలో నివేదికను తయారుచేసి ఎన్నారై కన్వీనర్ గా డాక్టర్ షేక్ చాంద్ ఆశ 20 సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తూ ఈ రోజు కాంగ్రెస్ పార్టీ పక్షాన మేనిఫెస్టో కమిటీలో చర్చ జరగడం, ఆ చర్చలో నేను పాల్గొనడం నాకు ఎంతో గౌరవంగా భావిస్తూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డి నాయొక్క కృతజ్ఞతలు తెలుపుతూ ఎన్ఆర్ఐ కన్వీనర్ టిపిసిసి బాధ్యతలు నాకు అప్పజెప్పి నా పక్షాన ఎన్నారై బాధితుల పక్షాన కొన్ని సూచనలు సలహాలు ఎన్నారై బాధితుల భద్రతగా వారికి కావలసిన ప్రభుత్వ పరంగా చట్టాలలో మార్పులు అదే విధంగా చనిపోయిన ప్రతి కుటుంబానికి బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎన్నారై ఫండ్ కింది ఇవ్వాలని కోరుతూ ఇమిగ్రేషన్ యాక్ట్ 1983 చట్టాన్ని సవరిస్తూ ప్రవాస భారతీయ భీమ గతంలో పది లక్షలు ఇన్సూరెన్స్ పాలసీ ఉండగా 25 లక్షలు చేయాలని కోరుతూ మరిన్ని అంశాల మీద నివేదికను సమర్పించడం జరిగింది. కేసీఆర్ గత ఉద్యమ



సమయంలో ప్రభుత్వ భూములు అమ్మి అయిన గల్ఫ్ బాధితుల కుటుంబాలకు 500000 ఐదు లక్షల పంపిస్తానని మాట తప్పిన కేసీఆర్ కు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెపుతూ ఎన్నారై పాలసీని పూర్తిస్థాయి అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ నా యొక్క రూల్స్ అండ్ రెగ్యులేషన్ ఎన్నారై కోర్ట్ ఎన్నారై పోలీస్, ఎన్నారై కమిషన్, ఎన్నారై హెల్ప్లైన్ సెంటర్ శ్రీధర్ బాబు గతంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఉపముఖ్యమంత్రి రాజనర్సింహ, లక్ష్మయ్య ఇతర నాయకులు ఇట్టి నాయకులతో చర్చలు జరిపివ్వడం జరిగింది. ఎన్నారై పాలసీ డిక్లరేషన్ ఈరోజు ఆవిష్కరిస్తూ తెలంగాణ ఇన్చార్జ్ అయినటువంటి మాణిక్యరావు ఠాగూర్ గత సమావేశంలో వారు కోరినట్టుగా గతంలో ప్రభుత్వాలు ఏమి చేసినాయి. ఇప్పుడు ఏమి చేయాలి, ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేయలేదు, సంపూర్ణ నివేదికను వారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగిందని ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్. డాక్టర్ షేక్ చాంద్ పాషా ఓకం ప్రకటనలో పేర్కొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు



వరంగల్, సెప్టెంబర్13 : వరంగల్ జిల్లాలో అంతర్ రాష్ట్రం దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. దొంగల ముఠా నుంచి బంగారు, వజ్రాల ఆభరణాలు, రూ. 5,20,000 విలువైన గంజాయి, ఒక పిస్టల్, ఐదు రౌండ్ల బుల్లెట్లు, కారు, నాలుగు మొబైల్స్, రెండు వాకీటాకీలు, నాలుగు నకిలీ ఆధార్ కార్డులు, రూ. 5 వేల నగదును పోలీసులు సీజ్ చేశారు. అపార్ట్‌మెంట్లలో తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనాలతో పాటు గంజాయి విక్రయాలకు కూడా పాల్పడుతున్నట్లు తేలింది. దొంగల ముఠాలోని భ్యులను అక్బర్ ఖురేషి, కపిల్ జాటోవ్, మహమ్మద్ షరీఫ్, ఎండీ జాద్ ఖాన్‌గా గుర్తించారు. వీరంతా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని తెలిపారు.

## చేనేత ప్రతిభను ప్రపంచ దేశాలకు చాటి పోచంపల్లి



యాదాద్రి భువనగిరి,సెప్టెంబర్13 : పోచంపల్లి చేనేత టైఅండ్డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లు అద్భుతం అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ప్రశంసించారు. ఇంటినే రీసెర్చ్ సెంటర్‌గా మార్చుకుని తెలంగాణ చేనేత ప్రతిభను ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లికి చెందిన ఆచార్య లక్ష్మణ్ బాపూజీ అవార్డ్ గ్రహీతలు బోగ బాలయ్య- సరస్వతి ఇంటికి అనుకోని అతిథిలా వెళ్లిన మంత్రి, బాలయ్య కుటుంబ సభ్యులను ఆశ్చర్య పరిచారు. భువనవగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డితో కలిసి 10 వేల రంగులు వచ్చేలా తయారు చేసిన చీరను పరిశీలించారు. బోగ బాలయ్య రూపొందించిన 10వేల రంగుల భారత దేశం పటంతో కూడిన డబుల్ ఇక్కత్ వస్త్రాన్ని డిజైన్లను చూసి ప్రశంసించారు. చేనేత రంగానికి ప్రపంచ నలువైపులా పేరు తేవడానికి ఇంటినే ప్రయోగశాలగా మార్చుకుని పోచంపల్లి టై అండ్ డై ఇక్కత్ హ్యాండ్లూమ్ డిజైన్,రీసెర్చ్‌డెవలప్‌మెంట్‌అండ్‌ప్రొడక్షన్ సెంటర్ నిర్వహిస్తున్న బాలయ్య- సరస్వతి దంపతులకు ప్రోత్సాహం అందించేందుకు అన్ని వసతులతో కూడిన షేడ్ ను మంజూరు చేశారు.

## న్యాయం కనుచూపు మేర లేకుంటే ఇక కత్తి పట్టడమే

### సిద్ధార్థ లూథ్రా ఆసక్తికర వ్యాఖ్యలు

హైదరాబాద్,సెప్టెంబర్ 13 : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు అతను చేసిన ఓ ట్వీట్ ఆసక్తిగా మారింది. దీంతో ఈ ట్వీట్ సామాజిక మాధ్యమాలలో షేర్ చేస్తున్నారు. ఈ ట్వీట్?లో గురు గోవింద్ సింగ్ సూక్తులు ప్రస్తావించారు. సిద్ధార్థ లూథ్రా ఆసక్తికర ట్వీట్ చేశారు. అన్ని ప్రయత్నాలు చేసినా.. న్యాయం కనుచూపు మేర లేకుంటే ఇక కత్తి పట్టడమేనంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పోరాటానికి ఇదే సరైన విధానమంటూ గురుగోవింద్ సింగ్ ప్రవచనాన్ని పేర్కొన్నారు. నేటి సూక్తి అంటూ సిద్ధార్థ లూథ్రా చేసిన ఈ ట్వీట్ సర్వత్రా చర్చనీయాంశమైంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను ఈనెల 19కి హైకోర్టు వాయిదా వేసింది. విచారణను క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీఐడీ సమయం కోరడంతో.. అందుకు హైకోర్టు అంగీకరించింది. అదే విధంగా సీఐడీ వేసిన కస్టడీ పిటిషన్‌పై ఈ నెల 18వ తేదీ వరకూ విచారణ చేపట్టవద్దని ఏసీబీ కోర్టును.. హైకోర్టు స్పష్టం చేసింది. చంద్రబాబును 5 రోజులు కస్టడీకి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఈ విషయాన్ని చంద్రబాబు తరఫున వాదనలు వినిపిస్తున్న న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకురావడంతో.. ఈ మేరకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా విచారణను ఈనెల 19వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. ఇందులో చంద్రబాబు నాయుడుని మొదటి నిందితుడిగా సీఐడీ పేర్కొంది. మరోవైపు చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' పేరుతో టీడీపీ ప్రజాచైతన్య కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీంతో నేటి నుంచి ఈ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. స్కిల్? డెవలప్?మెంట్ కేసులో ప్రభుత్వ కుట్రలను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు అరెస్టుపై ఓ పాటను విడుదల చేయగా.. అది సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతుంది. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## రూ.40 కోట్లకుపైగా మోసం

న్యూఢిల్లీ,సెప్టెంబర్13 : కల్నల్‌గా నటిస్తూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఓ రిటైర్డ్ సైనికుడిని ఉత్తరప్రదేశ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ మంగళవారం (సెప్టెంబర్ 12) అరెస్ట్ చేసింది. ఎంతో మంది యువతను మోసం చేసి కోట్ల సొమ్మును కొల్లగొట్టడంతో యూపీలోని గంగా నగర్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసును ఎస్టీఎఫ్ దర్యాప్తు చేస్తోంది. మోసానికి పాల్పడిన నిందితుడు రూ.40 కోట్లకు పైగా ఆస్తులను వెనకేసినట్లు విచారణలో తేలింది. అధికారులు అందించిన సమాచారం ప్రకారం.. ఆర్మీ ఉద్యోగాల పేరిట నిరుద్యోగ యువతకు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు జారీ చేస్తోన్న నకిలీ ఆర్మీ కల్నల్ సత్యపాల్ యాదవ్‌ను ఉత్తరప్రదేశ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (%యాఖీ%) అరెస్టు చేసింది. ఈ కేసులో నకిలీ కల్నల్ సత్యపాల్ యాదవ్‌ను విచారించగా పలు షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఎస్టీఎఫ్‌కి అందిన సమాచారం ప్రకారం నకిలీ కల్నల్ కుటుంబం మొత్తం మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరిట యువతను మోసం చేస్తూ దాదాపు రూ.40 కోట్లకు పైగా విలువైన చర, స్థిరాస్తులను సంపాదించారు. ఈ క్రమంలో దాదాపు 34 మంది నిరుద్యోగ యువతను మోసం చేశారని, ఒక్కొక్కరి నుంచి రూ.10 నుంచి 15 లక్షలు తీసుకున్నట్లు దర్యాప్తులో బయటపడింది. నిందితుడి కొడుకు, కుటుంబం మొత్తం కలిసి ఈ ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కేసు గురించి ఏఎస్పీ, ఎస్టీఎఫ్ బ్రిజేష్ సింగ్ మాట్లాడుతూ..మీరట్‌లోని గంగా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కసేరుబక్సర్ ప్రాంతంలోని నకిలీ కల్నల్ డీఎస్ చౌహాన్ నివాసంపై సోమవారం ఎస్టీఎఫ్ ఆకస్మిక దాడులు చేశారు. బులంద్‌షహర్ జిల్లాకు చెందిన నిందితుడు అసలు పేరు సత్యపాల్ సింగ్ యాదవ్. నిందితుడికి రజత్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. దాడి సమయంలో వీరిద్దరు ఇంట్లో కనిపించలేదు. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సత్యపాల్ పదవీ విరమణ చేసినప్పుడు అతని ఖాతాలో రూ.4 లక్షల 30 వేలు ఉన్నాయి. మోసం చేసి రూ.40 కోట్ల ఆస్తిని సంపాదించాడు. కల్నల్ యూనిఫాం ధరించి మోసాలకు పాల్పడేవాడు. నిందితుడి ఇంటి నుంచి 8 నకిలీ గుర్తింపు కార్డులు, 2 మొబైల్ ఫోన్లు, 5 రబ్బర్ స్టాంపులు, 1 ప్రింటర్, 5 జాయినింగ్ లెటర్లు, 38 స్పీడ్ పోస్ట్ స్లిప్‌లను ఎస్టీఎఫ్ స్వాధీనం చేసుకుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను మోసం చేసిన సత్యపాల్ సింగ్ యాదవ్ తనను తాను రిక్రూట్‌మెంట్ బోర్డు కల్నల్‌గా పరిచయం చేసుకునేవాడు. కేవలం 10వ తరగతి మాత్రమే ఉత్తీర్ణుడైన సత్యపాల్ సింగ్ యాదవ్ 1985లో ఆర్మీలో చేరాడు. 2003లో నాయక్ ర్యాంక్‌తో భారత సైన్యంలో పనిచేసి రిటైరయ్యాడు. మూడేళ్ల తర్వాత సత్యపాల్‌కు పక్షవాతం వచ్చింది. ఆ తర్వాత డబ్బు సంపాదించేందుకు మోసాలు ప్రారంభించాడు. దాడి సమయంలో సత్యపాల్ తన ఇంట్లోనే ఉండి సైన్యంలో రిక్రూట్‌మెంట్ గురించి కొంతమంది యువతతో మాట్లాడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సత్యపాల్ కల్నల్ డ్రెస్‌లో కనిపించేవాడు. అక్కడే ఉన్న మరి కొందరు యువకులు ఆర్మీ డ్రెస్‌లో ఉండటంతో బాధితులకు అనుమానం వచ్చేది కాదు. అంతేకాకుండా అతను కల్నల్ నేమ్‌ప్లేట్‌ను కూడా తయారు చేసిపెట్టుకున్నాడు. ఓ వ్యక్తి తన సోదరిని ఆర్మీలో ఎల్‌డీసీ క్లర్క్‌గా రిక్రూట్‌మెంట్ ఇప్పిస్తానని నమ్మబలికి రెండేళ్ల క్రితం నిందితుడికి రూ.16 లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత ఈ ఏడాది మే నెలలో యువకుడి సోదరి పేరు మీద సత్యపాల్ జాయినింగ్ లెటర్ ఇచ్చాడు. ఆ లెటర్ తీసుకుని మే 7వ తేదీన జాయినింగ్ లెటర్‌తో లక్నోలోని రిక్రూట్‌మెంట్ ఆఫీస్ హెడ్ క్వార్టర్‌కు వెళ్లగా ఈ మోసం బయటపడింది. దీంతో అప్రమత్తమైన ఆర్మీ అధికారులు సత్యపాల్ యాదవ్ నివాసంపై దాడి చేసి అరెస్ట్ చేశారు.

# ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం
- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ప్రారంభమైన నిరాహారదీక్ష



హైదరాబాద్,సెప్టెంబర్ 13 : నిరుద్యోగ భృతి హామీని కూడా తుంగలో తొక్కిన బీఆర్ఎస్తెలంగాణలోని కేసీఆర్ సర్కార్ నిరుద్యోగులకు, యువతకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులు బుధవారం 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు. సిటీ నడిబొడ్డున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ వద్ద ప్రారంభమైన నిరాహారదీక్షకు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. నిరుద్యోగులు, యువకుల సమస్యలపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్‌తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు ఈ దీక్షలో పాల్గొన్నారు. గత 9 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని, నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీని కూడా తుంగలో తొక్కిందని కిషన్‌రెడ్డి ఫైరయ్యారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాలు అనే నినాదంతో అధికార పగ్గాలు చేపట్టిన కేసీఆర్.. నిరుద్యోగులను నిండా ముంచేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన స్టూడెంట్స్‌కు, నిరుద్యోగులకు కేసీఆర్ సర్కార్ అన్యాయం చేసిందన్నారు. ఇంటింటికీ ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. తమ రాష్ట్రంలోనే ఉద్యోగాలు వస్తాయని కలలు కన్న యువతను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఎగ్జామ్ పేపర్ల లీక్‌పై.. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత 30 లక్షల మంది నిరుద్యోగుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు కేసీఆర్ ప్రభుత్వానికి లేదని.. ఈ విషయాన్ని నిరుద్యోగులు చెబుతున్నారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టుల్లో అధికార పార్టీ లీడర్స్ కమీషన్లు తీసుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కొందరు నాయకులు తమ వాటా పొందిన తర్వాతే రాష్ట్రంలోకి.. కంపెనీలను అనుమతిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఫండ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ బలోపేతం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అవినీతి, దొరల పాలనపై పోరాటం కొనసాగుతుందన్నారు. కేసీఆర్ ను గద్దె దింపేవరకు విశ్రమించేది లేదన్నారు. కేసీఆర్ దుష్ట పాలనపై అన్ని వర్గాల జనం అసంతృప్తితో ఉన్నారని చుగ్ చెప్పుకొచ్చారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోతుందని ఆయన పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో 100 శాతం లక్ష్యం సాధించామని మినిస్టర్ కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ అంశంపై చర్చకు రావాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామన్న కేసీఆర్ ప్రకటన ఏమైందని తరుణ్ చుగ్ ప్రశ్నించారు. తెలంగాణలో దళిత బంధు అమలు కేవలం బై ఎలక్షన్ జరిగిన అసెంబ్లీ నియోజకవర్గాలకే పరిమితమైందన్నారు.

## నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రిలో పేలిన సిలిండర్

నల్గొండ, సెప్టెంబర్ 13 : నల్గొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో గ్యాస్ సిలిండర్ పేలింది. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో సిలిండర్ పేలడంతో భారీగా పొగలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన రోగులు, సిబ్బంది బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్టోర్ రూంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ఆస్పత్రి మొత్తం పొగలు ఆవరించడంతో బయటకు పోయేందుకు కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రానాపాయంలేదని తెలిపారు.

## బాబుని అక్రమ అరెస్టు చేసినవారికి పుట్టగతులు ఉండవు : అశ్వినీ దత్

హైదరాబాద్,సెప్టెంబర్ 13 : చంద్రబాబును అక్రమ అరెస్ట్ చేశారని అశ్వినీదత్ పేర్కొనగా.. తాజాగా ప్రముఖ నటుడు రజినీకాంత్ చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించారు. లోకేష్‌కి ఫోన్‌కాల్ చేసి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అక్రమ కేసులు చంద్రబాబును ఏమీ చెయ్యలేవంటూ భరోసా ఇచ్చారు. ఇవాళా ,రేపు జైల్లో చంద్రబాబుతో వరుస ములాఖాత్‌లు ఉన్నాయి. కాసేపట్లో చంద్రబాబును కలవనున్నారు అడ్వకేట్ లూథ్రా. కేసులపై తదుపరి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించనున్నారు. ఈ సాయంత్రం బాబుతో బాలకృష్ణ ములాఖాత్ అవ్వనున్నారు. రేపు రాజమండ్రి సెంట్రల్ జైల్‌కి వెళ్లి బాబుతో ములాఖాత్ అవ్వనున్నారు పవన్ కల్యాణ్.

## భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..


న్యూఢిల్లీ,సెప్టెంబర్13 : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా తొమ్మిదో రోజు కూడా భారీ లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా నిఫ్టీ 50 మొదటిసారిగా రికార్డ్ స్థాయిలో 20,070 పాయింట్ల వద్ద స్థిరపడింది. దేశీయ వృద్ధిపై మదుపరులు ఆశాజనకం ఉండడంతో దేశీయ మార్కెట్లు వరుస లాభాలను మూటగట్టుకుంటున్నాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 245 పాయింట్లు లాభపడి 67,466 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 76 పాయింట్లు వృద్ధి చెంది 20,070 పాయింట్లు వద్ద స్థిరపడింది. లాభనష్టాలు బుధవారం ప్రధానంగా దేశీయ స్టాక్ మార్కెట్‌లోని.. బ్యాంకింగ్, ఎనర్జీ, టెలికాం షేర్స్ భారీగా లాభపడ్డాయి. లాభపడిన షేర్స్ : భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, టాటా మోటార్స్ నష్టపోయిన స్టాక్స్ ఎంఅండ్‌ఎం, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్, టీసీఎస్, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్ ఎఫెక్ట్ పడలేదు! అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల పవనాలు వీచినప్పటికీ.. దేశీయ మార్కెట్లపై అవి పెద్దగా ప్రభావంచూపలేకపోయాయి. ఆగస్టులో దేశీయ రిటైల్? ద్రవ్యోల్బణం 6.83 శాతానికి దిగివచ్చింది. మరోవైపు దేశీయ పరి శ్రమల ఉత్పత్తిభారీగా పెరిగింది. దీనితో భారతదేశ వృద్ధి అంచనాలు చాలా ఆశాజనకంగామారాయి.అందుకే మదుపరులు స్టాక్ మార్కెట్‌లోఇన్వెస్ట్ చేయడానికి అత్యంత ఉత్సాహం చూపిస్తున్నారు. యూఎస్ ఇన్‌ఫ్లేషన్‌డేటా,అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ ప్రకటన కోసం మదుపరులు వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తున్నారు. దీనికి తోడు యూకే ఆర్థిక వ్యవస్థ అస్థిరంగా ఉండడం, క్రమంగా ముడి చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో.. అంతర్జాతీయ మార్కెట్లు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనవుతున్నాయని..ఆర్థిక సియోల్, షాంఘై,హాంకాంగ్‌మార్కెట్లు బుధవారం నష్టాలతోముగిశాయి. మరోవైపుటోక్యోస్టాక్‌మార్కెట్లు మాత్రం లాభాలతో స్థిరపడ్డాయి. బుధవారంఅంతర్జాతీయంగాముడిచమురు ధరలు0.66 శాతం పెరిగాయి.ప్రస్తుతంబ్యారెల్ ముడి చమురు ధర 92.56 డాలర్లుగా ఉంది.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య!



రాయచోటి, సెప్టెంబర్13 : మానవత్వం మంట కలిసి పోతుంది. అక్రమ సంబంధాలు తన మన తేడా లేకుండా సొంత వారినే కడతేరుస్తున్నాయి. ప్రశాంతంగా సాగాల్సిన సంసారాన్ని నరకం చేసుకుంటున్నారు. అక్రమ సంబంధానికి అలవాటు పడి భర్తను కడతేర్చిన సంఘటన రాయచోటి పట్టణంలో చోటుచేసుకుంది. ఈ కేసును పోలీసులు రెండు రోజుల్లో చేదించి నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్కు పంపించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రకాష్ నగర్ పాపిరెడ్డి కోళ్ల ఫారాం దగ్గర వీఆర్వో ఆంజనేయులు నాయుడు అనుమానాస్పద మృతి చెందారు. ఈయన ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి మండలం లో వీరబల్లి టౌన్ వీఆర్వో గా ఆంజనేయులు నాయుడు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్నట్లుండి ఆదివారం రోజు తెల్లవారు జామున ఆంజనేయులు మృతి చెందినట్లు ఆయన భార్య నందిని పోలీసులకు తెలిపింది. అయితే ఈకేసులో పెద్ద ట్విస్ట్ ఏమిటంటే చనిపోయున వీఆర్వో భార్యే ఈ కేసులో ప్రధాన నిందితురాలు. అక్రమ సంబంధానికి అలవాటు పడి భర్తను చంపాలని పక్కా ప్లాన్ చేసి పథకం ప్రకారం తన ప్రియుడు చిన్నపరెడ్డితో భర్త చావుకు ప్లాన్ గీసింది. నందిని అనుకున్నదే తడవుగా చిన్నపరెడ్డితో తన ప్లాన్ ను అమలు చేసింది. చిన్నపరెడ్డి తన స్నేహితుడి సహాయంతో వీఆర్వో ఆంజనేయులు నాయుడుని పథకం ప్రకారం హత్య చేశాడు. హత్య అనంతరం ఏం ఎరగని నంగనాచి లాగా భార్య ఏడుస్తూ పోలీసులకు సమాచారం ఇచ్చింది. భార్యపై అనుమానం వచ్చిన పోలీసులు ఆ కోణంలో కూడా విచారణ చేయగా అసలు సూత్రధారి సొంత భార్య నందిని నేనని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఆమెను ఆమెతోపాటు ప్రియుడు చిన్నపురెడ్డిని అతని స్నేహితుడు సురేష్ ను ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాయచోటి పట్టణంలో ఆదివారం హత్య కాబడిన వీఆర్వో ఆంజనేయులు నాయుడు కేసును రెండు రోజులలో ఛేదించామని, పథకం ప్రకారమే ప్రియుడు చిన్నప రెడ్డి అతని స్నేహితుడు సురేంద్ర రెడ్డి తో కలిసి భర్త ఆంజనేయులు నాయుడును భార్య నందిన్ హత్య చేయించిందని డీయస్పీ తెలిపారు. భర్త ఆంజనేయులు నాయుడు తన వివాహేతర సంబంధానికి అడ్డుగా వున్నాడని, అందుకే అంతమొందించినట్లు డీయస్పీ తెలిపారు. భార్య నందిని ప్రవర్తన పై అనుమానంతో ప్రవర్తన మార్చుకోవాలని మృతుడు ఆంజనేయులు నాయుడు మందలించాడు. ఈ విషయం బయటకు తెలిసిపోవడంతో చేసేదేమీ లేక భర్తను హత్య చేయడమే సరైన పరిష్కారం అనుకున్న నందిని అనుకున్నదే తడువుగా విషయాన్ని తన ప్రియుడికి తెలిపింది. అనంతరం హత్యకు పక్కా ప్లాన్ గీసింది. ప్రియుడు చిన్నపరెడ్డి తో కలిసి భర్త హత్యకు ప్లాన్ చేసింది. చిన్నప నాయుడు నిద్రిస్తున్న సమయంలో హత్య చేసినట్లు నిందితులు తెలిపారు. అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచి వివరాలు వెల్లడించారు డీఎస్పీ మహబూబ్ భాష. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## నవంబరు 2, 3 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు



### విద్యార్థులకు 2 రోజులపటు సెలవులు..!

హైదరాబాద్,సెప్టెంబర్ 13 : తెలంగాణలో విద్యార్థులకు వరుసగా సెలవులు వస్తూనే ఉన్నాయి. ఇటీవల వర్షాలు మొదలు వివిధ కారణాలతో విద్యాసంస్థలు మూతపడ్డాయి. తాజాగా మరోసారి సెలవుల అంశం తెరమీదకు వచ్చింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ధ్వర్యంలో ఆగస్టులో నిర్వహించాల్సిన గ్రూప్ 2 పరీక్షలు.. వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించాల్సిన పరీక్షలు.. అభ్యర్థుల ఆందోళన కారణంగా అర్థంతరంగా వాయిదా వేశారు. ఈ పరీక్షలను తిరిగి నవంబరు 2, 3 తేదీల్లో నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో.. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు టీఎస్?పీఎస్సీ ఉన్నతాధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లతో చర్చలు చేపడుతున్నారు. టీఎస్?పీఎస్సీ మొత్తం 783 గ్రూప్-2 పోస్టులకు పరీక్షలు నిర్వహించనుంది. ఈ పరీక్షలకు 5లక్షల 51 వేల 943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అభ్యర్థుల ఎంపిక పరీక్షను ఓఎంఆర్ పద్ధతిలో తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్ నిర్వహించనుంది. గతంలో పేపర్ లీకేజీ వ్యవహారం కారణంగా ఎంతటి దుమారం చెలరేగిందో తెలిసిందే. ఈ నేపథ్యంలో.. ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ పరీక్షలు నిర్వహించాలని టీఎస్?పీఎస్సీ భావిస్తోంది. తద్వారా.. ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఇవ్వకూడదని బలమైన కసరత్తు చేస్తోంది. గ్రూప్-2 పరీక్షలకు పెద్ద ఎత్తున పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే.. ఈ పరీక్షా కేంద్రాలన్నీ పాఠశాలల్లోనే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో.. ఆయా విద్యాసంస్థల్లో తరగతుల నిర్వహణ సాధ్యం కాదు. అందుకే.. ఎక్కడైతే పరీక్షలు నిర్వహించనున్నారో.. ఆయా పాఠశాలలకు సెలవులు మంజూరు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. నవంబరు 2వ తేదీ గురువారం అవుతుండగా.. 3వ తేదీ శుక్రవారం అవుతోంది. ఈ రెండు రోజులు సెలవులు మంజూరు చేయనున్నారు. అయితే.. ఈ సెలవులు అన్ని విద్యాసంస్థలకు కాదు. పరీక్షా కేంద్రాలుగా ఉన్న విద్యాసంస్థలకు మాత్రమేనని అధికారులు ప్రకటించారు.

## ఇమ్రాన్‌ఖాన్‌ను వెంటాడుతున్న కష్టాలు

### జ్యుడిషియల్ కస్టడీని పొడిగించిన ప్రత్యేక కోర్టు

పాకిస్తాన్, సెప్టెంబర్13 : రహస్య పత్రాల లీకేజీ వ్యవహారంలో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ జ్యుడీషియల్ కస్టడీని ప్రత్యేక కోర్టు ఈ నెల 26 వరకు పొడిగించింది. జైలు నుంచి త్వరగా బయటపడాలని భావిస్తున్న ఇమ్రాన్ ఆశలకు ప్రత్యేక కోర్టు ఆదేశాలతో గండిపడినట్లయ్యింది. భద్రతా కారణాల నేపథ్యంలో ప్రతాల లీకేజీ కేసు విచారణ అటాక్ జైలులో జైలులో జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ జుల్కర్నైన్ ఆదేశించారు. ఇదే కేసులో ఇమ్రాన్ సన్నిహితుడు, విదేశాంగశాఖ మాజీ మంత్రి షా మహమూద్ ఖురేషీ సైతం కస్టడీలో ఉన్నారు.ఆయన కస్టడీనితం ఈ నెల 26 పొడిగించింది. ఈ సమాచారాన్ని పీటీఆర్ పార్టీ ఒక సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. అయితే, గతేడాది జరిగిన ఓ ర్యాలీలో ఇమ్రాన్ ఖాన్ ఓ రహస్య ప్రతాన్ని చూపించారు. ఆయాపత్రాలపై విచారణలో ప్రశ్నించగా.. తాను ఎక్కడో పోయిందని దర్యాప్తు సంస్థల ముందు వాంగ్మూలం ఇచ్చారు. ఇమ్రాన్ తోషాఖానా కేసులో ఆగస్టు 5 నుంచి పంజాబ్‌లోని అటాక్ జైలులో ఉండగా.. అదే నెల 29న ఇస్లామాబాద్ హైకోర్టు దిసభ్య ధర్మాసనం ఇమ్రాన్‌ను విడుదల చేయాలని ఆదేశించింది.రహస్య ప్రతాల లీకేజీ వ్యవహారంలో జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఎదురైంది. వాస్తవానికి కోర్టులో విచారణ జరుగాల్సి ఉండగా.. భద్రతా కారణాల నేపథ్యంలో అటాక్ జైలులోనే విచారణ జరిపేందుకు ఈ నెల 15న పాక్ న్యాయమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కోర్టులో విచారించకుండా జైలులో విచారించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లు దాఖలయ్యాయి. ఆయా పిటిషన్లపై విచారణను న్యాయమూర్తి మంగళవారం తీర్పును రిజర్వ్ చేశారు.అయితే, గతేడాది మార్చిలో ఇమ్రాన్ ఖాన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరిగాయి. ఓ ర్యాలీలో పాల్గొన్న ఇమ్రాన్ ఖాన్ తన జేబులో నుంచి ఓ పత్రాన్ని తీసి చూపిస్తూ.. తన ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు 'అంతర్జాతీయ కుట్ర' జరిగిందంటూ ఆరోపించారు. అయితే, ర్యాలీలో తాను చూపిందని రహస్య పత్రం అంటూ వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ పేపర్‌ను ఎక్కడో పోయిందని.. ఎక్కడ పెట్టానో గుర్తు లేదని ఇమ్రాన్ పేర్కొన్నారు.

## చెడ్డి గ్యాంగ్, పార్ధు గ్యాంగ్‌ను మించిన ఘరానా దొంగలు

### కర్నూల్, వరంగల్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో పట్టుబడ్డ ముఠా

వరంగల్,సెప్టెంబర్ 13 : అమ్మో.. యమ డేంజర్ ఘజియాబాద్ గ్యాంగ్.. చెడ్డి గ్యాంగ్.. పార్ధు గ్యాంగ్ ను మించిన ఘరానా దొంగలు వీళ్ళు..ఒకటికాదు రెండుకాదు ఆరు రాష్ట్రాల్లో వరుస దోపిడీలతో షేక్ చేశారు. కారులో వచ్చి క్లాస్ గా దోచుకు పోయారు..పాపం పండి వరంగల్ పోలీసుల చేతికి చిక్కారు. ఆ ముఠా నుండి కిలోల కొద్ది బంగారం, వజ్రాల అభరణాలు, తుపాకీ దొరికింది.. కార్లలో వచ్చి క్లాస్ గా దోచుకుపోయే డేంజర్ దొంగలంతా యూపీ కి చెందిన ఒకే కుటుంబంగా వరంగల్ పోలీసులు గుర్తించారు.. ఢిల్లీ నుండి మొదలుకొని కర్ణాటక, మహారాష్ట్ర,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాలలో వరుస దోపిడీలతో హడలెత్తించారు.. వరంగల్ లో కేవలం మూడు గంటల వ్యవధిలోనే ఏడు అపార్ట్మెంట్లలో చోరీలకు పాల్పడ్డారు.. అపార్ట్‌మెంట్లలో తాళంవేసి వున్న ఇండ్లను టార్గెట్‌గా చేసుకోని ప్రత్యేక యంత్రాలతో తాళాలు బ్రేక్ చేసి దోపిడీలకు బరి తెగించారు.. చోరీ లు మాత్రమేకాదు కారులో క్లాస్ గా గంజాయి రవాణా చేస్తున్న ఆ నలుగురు సభ్యుల ముఠా వరంగల్ పోలీసుల చేతికి చిక్కింది.. ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లా పోలీసులు వరంగల్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో ఈ ముఠా పట్టుబడింది.. వీరి నుండి రెండు కోట్లు విలువగల సూమారు 2కిలో 380 గ్రాముల బంగారు, వజ్రాల అభరణాలు, ఐదు లక్షల 20 వేల రూపాయల విలువ గల 14కిలోల ఎండు గంజాయితో పాటు ఒక పిస్టల్, ఐదు రౌండ్లు బుల్లెట్స్, ఒక కారు, నాలుగు సెల్ఫోన్లు, రెండు వాకీటాకీలు, నాలుగు నకిలీ అధార్కార్డులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన ముఠా అంతా ఒకే కుటుంబం వారిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ కు చెందిన మహమ్మద్ అక్బర్ ఖురేషి, కపిల్ జాటోవు, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ జాద్ ఖాన్ వున్నారు.. వీరంతా ఘజియాబాద్ కు చెందిన వారే.. ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.5వ తేదిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏడు అపార్ట్మెంట్లల్లో తాళంవేసి వున్న ఎనిమిది ఫ్లాట్స్ లలో చోరీలకు పాల్పడ్డారు.. బంగారు, వెండి అభరణాలతో పాటు నగదు పహరించుకు పోయారు..

# హుస్నాబాద్ ఐఓసీ ప్రారంభం

- పొట్లపల్లి రామాలయానికి, ఎసిపి ఆఫీసుకు భూమి పూజ.
- నూతన టీఎన్జీవో భవన నిర్మాణానికి భూమి పూజ
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు



హుస్నాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు): హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు 21 కోట్ల 90 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ ప్రారంభోత్సవాల కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. పొట్లపల్లి రామాలయం 100 సంవత్సరాల చరిత్ర గలదని గతంలో 108 గుడులు పొట్లపల్లి గ్రామంలో ఉండేవని పెద్దలు చెప్పుకుంటున్నారని స్వయంభు రాజరాజేశ్వర స్వామి వెలసిన గుడి తెలంగాణలో వేములవాడ తరువాత రెండవ స్థానంలో ప్రసిద్ధి చెందిందని మంత్రి హరీష్ రావు అన్నారు. రామాలయం పురాతనమైనదని నూతనంగా నిర్మించాలని ఇక్కడి ప్రజలు కోరిన వెంటనే 40 లక్షల రూపాయలు నిర్మాణం కోసం కేటాయించామని మంత్రి తెలిపారు అనంతరం పొట్లపల్లి స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం హుస్నాబాద్ పట్టణంలో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణం ప్రక్కన 2 కోట్ల 80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఎసిపి ఆఫీసుకు మంత్రి హరీష్ రావు, సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత, ఎమ్మెల్యే సతీష్ కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గానికి తలమానికమైన ఐఓసీ భవనం 18 కోట్ల 50 లక్షల వ్యయంతో 17 ప్రభుత్వ కార్యాలయాలు ఐఓసీ బిల్డింగును ప్రారంభించిన ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఒక్క దగ్గర ఉండే విధంగా కేవలం జిల్లా కేంద్రాలలో మాత్రమే సమీకృత పరిపాలన భవన సముదాయాలు నిర్మించుకున్నామని కానీ రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్మించిన హుస్నాబాద్ ఐఓసీ భవనం తెలంగాణ రాష్ట్రంలో మొదటిదని మంత్రి హరీష్ రావు అన్నారు. ప్రతిపక్షాలు కేవలం మాటలు మాత్రమే మాట్లాడతారని చేతలు మన ప్రభుత్వం చేస్తుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని నీటిపారుదల రంగంలో దేశంలోనే విప్లవాత్మకమైన చర్యలు చేపట్టి ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, మేనిఫెస్టోలో లేని పథకాలు కూడా ఎన్నో అమలు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ 7560 కోట్ల 17 లక్షలతో అభివృద్ధి చేశారని కార్యదీక్ష పరులు నిరంతరం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడు మన సతీష్ కుమార్ అని ఆయనను మూడోసారి అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించుకోవాలని తెలిపారు. ఐఓసీ ముందర 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న టీఎన్జీవో భవన నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం పోతారం శుభం గార్డెన్ దగ్గర జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమాయత్త సభలో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.




# స్టూడెంట్ల సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆందోళన

**గాంధీ మెడికల్ కాలేజీ వద్ద ఉద్రిక్తత**

**సస్పెన్షన్ పై పునరాలోచన లేదు: డీఎంఈ**

స్టూడెంట్స్ ర్యాగింగ్ కు పాల్పడలేదని, పునరాలోచించాలని వేడుకున్నారు. అయితే డీఎంఈ రమేశ్ రెడ్డి ర్యాగింగ్ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్లు తమను ర్యాగింగ్ చేస్తున్నారని ఫస్ట్ ఇయర్ ఎంబీబీఎస్ స్టూడెంట్స్ ఆవేదనతో ఢిల్లీలోని యూజీసీ యాంటీ ర్యాగింగ్ సెల్ కు ఫిర్యాదు చేశారన్నారు. వారు ఈ మెయిల్ ద్వారా తమకు ర్యాగింగ్ పై చెప్పారని, వెంటనే కాలేజీలోని యాంటీ ర్యాగింగ్ కమిటీ వెంటనే విచారణ జరిపామని తెలిపారు. ఎంక్వైరీలో జూనియర్ల పై సీనియర్లు ర్యాగింగ్ కు పాల్పడినట్లు రుజువైందన్నారు. దాంతో 10 మందిని ఏడాది పాటు కాలేజీ నుంచి సస్పెండ్ చేశామని స్పష్టం చేశారు. సస్పెన్సన్ విషయంలో ఎలాంటి పునరాలోచన లేదని, లేనిపోని ఆందోళనలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్.ఎం.సీ ర్యాగింగ్ నిరోదానికి కఠిన నిబంధనలు రూపొందించిందని, ఈ మేరకే తాము చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతో కష్టపడి చదివి, మెరిట్ సాధించి, ఇక్కడ ఎంబీబీఎస్ సీటు సంపాదించుకున్న పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న జీవితాశయంతో ఇక్కడకు వస్తారని, వారితో స్నేహంగా ఉంటూ, ఆదర్శంగా మెలగాల్సిన సీనియర్లు ఇలా ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ర్యాగింగ్ భరించలేక బాధితులు ఏదేని అఘాయిత్యానికి పాల్పడితే, వారి కుటుంబసభ్యులకు ఎవరు సమాధానం చెబుతారని డీఎంఈ ప్రశ్నించారు.

**లిక్కర్, సిగరేట్ తాగాలని సీనియర్ల ఒత్తిడి..**

గాంధీ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న ర్యాగింగ్ కు పాల్పడిన సీనియర్ల దారుణాలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. ఈనెల 1న అడ్మిట్ అయిన ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ ను అర్ధరాత్రి 2 గంటల సమయంలో తమ రూమ్లోకి పిలిపించుకొని, మ ద్యం , సిగరేట్ తాగమని సీనియర్లు టార్చర్ చేశారని తెలిసింది. అలాగే 24 గంటల పాటు షూస్ వేసుకొని, టక్ , టై తో ఉండాలని రూల్ పెట్టి హింసించారని సమాచారం. ఈ క్రమంలో చదవడానికి టైమ్ లేక జూనియర్లు సింగిల్ డిజిట్ మార్కులకే పరిమితమయ్యారని కొందరు ప్రొఫెసర్లు తెలిపారు. హాస్టల్ కు వస్తే సీనియర్లు వేధిస్తారని భయపడిన కొందరు జూనియర్లు గాంధీ ఆసుపత్రి ఎదురుగా అన్నదానం వద్ద బోజనం చేస్తున్నారని సమాచారం. వీరు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, భయంతో వణికి పోతున్నారని పలువురు ప్రొఫెసర్లు తెలిపారు. రూరల్ ఏరియాల నుంచి వచ్చిన వీరు ఇంటికి ఏడుస్తూ ఫోన్లు చేస్తు న్నారు. అసలు 21 ఏండ్ల లోపు మద్యం అమ్మాల్సి ఉండగా, 21 ఏండ్ల వయస్సు లోపున్న ఈ స్టూడెంట్లకు లిక్కర్ ఎలా వచ్చిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత ఏడాది కూడ గాంధీలో ర్యాగింగ్ కు పాల్పడిన 15 మందిని 3 నెలల పాటు సస్పెండ్ చేశారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. పలుమార్లు కాలేజీలో పలు కార్యక్రమాల సందర్భంగా ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, పోలీస్ అధికారులు ర్యాగింగ్ కు పాల్పడవద్దని, కఠిన చర్యలు ఉం టాయని చెప్పినప్పటికీ కొందరు సీనియర్లలో మార్పు రావడం లేదు.



# మహేష్ అంత రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడా..!



సూపర్ స్టార్ మహేష్ బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న గుంటూరు కారం. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహేష్ , త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానుంది. దాంతో మహేష్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అతడు, ఖలేజా తర్వాత మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఈ రానుంది. ఈ కు గుంటూరు కారం అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఖరారు చేశారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ లో మహేష్ కు జోడీగా శ్రీలీల నటిస్తుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న గుంటూరు కారం. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహేష్ , త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానుంది. దాంతో మహేష్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అతడు, ఖలేజా తర్వాత మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఈ రానుంది. ఈ కు గుంటూరు కారం అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఖరారు చేశారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ లో మహేష్ కు జోడీగా శ్రీలీల నటిస్తుంది. మహేష్ ఈ మాస్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే ఈ నుంచి విడుదలైన పోస్టర్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. శ్రీలీలతో పాటు మీనాక్షి చౌదరి ఈ లో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ అభిమానుల అంచనాలకు మించి ఉంటుందని తెలుస్తోంది. నిజానికి ఈ ఎప్పుడో షూటింగ్ జరుపుకోవాలి..కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అవుతూ వస్తుంది. ఇక ఈ సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ తో మహేష్ బాబు మరో హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. ఇదిలా ఉంటే మహేష్ బాబు ఈ కోసం దిమ్మతిరిగే రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని ఫిలిం సర్కిల్స్ లో చక్కర్లు కొడుతున్నాయి. దాదాపు 200 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ కు మహేష్ బాబు దాదాపు 80 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారని టాక్.




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్రెడ్డినిమర్యాద పూర్వకంగా కలిసి, పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్).

## 'జవాన్' ఖాతాలో అరుదైన రికార్డు..




బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ నటించిన 'జవాన్' సినిమా రోజుకో సెన్సేషన్? క్రియేట్ చేస్తోంది. విడుదలైన రోజు నుంచే థియేటర్లలో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న ఈ సినిమా ఆరో రోజుఅన్ని భాషలకు కలిపి రూ. 28.50 కోట్లు వసూలు చేసింది. మొదటి రోజు రూ. 75 కోట్లు కలెక్ట్? చేసిన ఈ మూవీ ఆ తర్వాత రూ. 53.23 కోట్లు, రూ.77.83కోట్లు, రూ.80.1 కోట్లు, రూ.32.92 కోట్లు, రూ.30 కోట్లు ఇలా పెద్ద మొత్తంలో వసూలు చేస్తూ బాక్సాఫీస్? వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ క్రమంలోఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఈ రూ. 574.89 కోట్లకు పైగా వసూలు చేసి 600 కోట్ల క్లబ్‌లోకి చేరేందుకు సిద్ధమైంది. భారీ అంచనాలు క్రియేట్ చేస్తూ ప్రేక్షకుల ముందుకొచ్చిన 'జవాన్' సినిమాకు థియేటర్లలో పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఇందులో షారుక్ లుక్ కొత్తగా ఉందని, యాక్షన్ సీన్స్ అదిరిపోయాయంటూ సినిమా చూసిన నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు. ఇక ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా తమిళ లేడీ సూపర్ స్టార్ నయనతార నటించగా.. విజయ్ సేతుపతి, సీనియర్ నటి ప్రియమణి , బాలీవుడ్ నటి సాన్యా మల్హోత్రా, యోగిబాబు, సునీల్ గ్రోవర్ లాంటి స్టార్స్ కీలక పాత్రల్లో కనిపించి ఆడియెన్స్‌ను మెప్పించారు. దీపికా పదుకొణె, సంజయ్ దత్ లాంటి స్టార్స్ అతిథి పాత్రల్లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించగా.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై గౌరీ ఖాన్ ఈ సినిమాను నిర్మించారు.

## హీరోయిన్లకు కృతి సలహాలిస్తోంది



కృతి సనన్ ఇప్పుడు నేషనల్ అవార్డు పొందిన యాక్ట్రెస్. ఈ విషయాన్నే చెబుతూ, ఈ గుర్తింపు తనకు అప్పనంగా రాలేదని అంటున్నారు కృతి. మనం ఒక స్థాయికి ఎదిగాం అంటే... దాని అర్థం, ఎన్నెన్నో మింగుడు పడని అనుభవాలను గుండెల్లో దాచుకున్నామనే... అంటున్నారు కృతి. నలుగురి ముందు అవమానాలు కొన్నిసార్లు తప్పవని చెప్పారు కృతి సనన్. మోడలింగ్ చేసే సమయంలో తనకు అలాంటి అనుభవాలు చాలానే ఉన్నాయంటున్నారు ఈ బ్యూటీ. ఒక సారి హై హీల్స్ వేసుకుని బురదలో డ్యాన్స్ చేయలేకపోయినప్పుడు కో ఆర్డినేటర్ అందరి ముందు చెడామడా తిట్టారని, తన తప్పు లేకపోయినా పడినట్టు చెప్పారు. కృతి సనన్ ఇప్పుడు నేషనల్ అవార్డు పొందిన యాక్ట్రెస్. ఈ విషయాన్నే చెబుతూ, ఈ గుర్తింపు తనకు అప్పనంగా రాలేదని అంటున్నారు కృతి. మనం ఒక స్థాయికి ఎదిగాం అంటే... దాని అర్థం, ఎన్నెన్నో మింగుడు పడని అనుభవాలను గుండెల్లో దాచుకున్నామనే... అంటున్నారు కృతి. నలుగురి ముందు అవమానాలు కొన్నిసార్లు తప్పవని చెప్పారు కృతి సనన్. మోడలింగ్ చేసే సమయంలో తనకు అలాంటి అనుభవాలు చాలానే ఉన్నాయంటున్నారు ఈ బ్యూటీ. ఒక సారి హై హీల్స్ వేసుకుని బురదలో డ్యాన్స్ చేయలేకపోయినప్పుడు కో ఆర్డినేటర్ అందరి ముందు చెడామడా తిట్టారని, తన తప్పు లేకపోయినా పడినట్టు చెప్పారు. ఎవరో ఏదో అన్నారని ఆగిపోకూడదని అప్‌కమింగ్ హీరోయిన్లకు తనవంతుగా సలహా ఇస్తున్నారు కృతి. మన మీద మనకు నమ్మకం, మన ప్రతిభ మీద నమ్మకం ఎప్పుడూ ఉండాలని చెప్పారు. లు హిట్ అయినా, ఫ్లాప్ అయినా అసలు పట్టించుకోకూడదని, కాకపోతే వాటి వల్ల ఎంతో కొంత నేర్చుకోవాలని చెబుతున్నారు ఈ బ్యూటీ. ప్రస్తుతం నార్త్ మీదే ఫోకస్ చేస్తున్నారు కృతి సనన్. ఇటీవల ప్రభాస్‌తో నటించిన ఆదిపురుష్ థియేటర్లలో పెద్దగా ఆడలేదు. అయినా ఆ లో సీతమ్మ తల్లిగా కృతి మెప్పించారనే అన్నారు సినీ విమర్శకులు. మన పని మనం వంద శాతం చేసినప్పుడు హాయిగా నిద్రపడుతుందన్నది కృతి నమ్మే ఫిలాసఫీ. మీ దగ్గర వెయ్యి రూపాయలున్నాయి. వాటిలో వంద రూపాయలను పోగొట్టుకున్నారు. ఆ వందా పోయిందని దిగులుపడుతూ, చేతిలో ఉన్న 900 రూపాయలను కూడా వదిలేసుకుంటారా? లేదు కదా... ఈ 900ని జాగ్రత్త చేసుకుంటారు కదా..

## చీరకట్టులో అదరగొట్టేసిన అనుపమ..



మొదటి తోనే తెలుగు అడియన్స్ హృదయాలను దోచేసిన హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. త్రివిక్రమ్ తెరకెక్కించిన అఆ తో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ కేరళ కుట్టి.. ఉంగరాల ముంగురులు.. చూడచక్కని రూపంతో.. అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో ఈ ముద్దుగుమ్మకు యూత్?లో ఫాలోయింగ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఓవైపు లతో బిజీగా ఉన్న ఈ బ్యూటీ.. అటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు లేటేస్ట్ క్రేజీ ఫోటోస్ షేర్ చేస్తుంటుంది. అలాగే పాట పాడుతూ.. డాన్స్ చేస్తూ వీడియోస్ పంచుకుంటుంది. ఇక ఇటీవలే ఓనమ్ సెలబ్రేషన్స్ సందర్భంగా మలయాళంలో పాట పాడి అలరించింది ఈ కేరళ కుట్టి. తాజాగా చీరకట్టుతో డాన్స్ చేసి యూత్ ఫిదా చేసింది. ప్లేయిన్ బ్లూ చీరలో మరింత అందంగా ముస్తాబై డాన్స్ చేసింది అనుపమ. ఈ బ్యూటీ వేసిన సింపుల్ స్టెప్స్ ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుండగా.. క్షణాల్లో వైరలయ్యింది. ఇక అనుపమ డాన్స్ వీడియోకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. ఇప్పటివరకు అనుపమకు ఇన్ స్టాలో 14 మిలియన్స్ ఫాలోవర్స్ ఉన్నారు. ఈ బ్యూటీ షేర్ చేసే వీడియోస్, ఫోటోలకు భారీగా లైక్స్ వస్తుంటాయి. సంప్రదాయ చీరకట్టులో అనుపమ షేర్ చేసే ఫోటోస్ నెట్టింట చక్కర్లు కొడుతుంటాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com